ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
సోమవారం 29, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు



## నియోజకవర్గంలో రూ.22.14 కోట్లతో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపనలు

బోనకల్, సెప్టెంబర్28 ప్రభాతవార్త
రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క

2వ పేజీలో...

మన ఆరోగ్యం మన చేతుల్లో
నిత్యం పదుల సంఖ్యలో గుండెపోటుతో మరణాలు
నేడు ప్రపంచ గుండె దినోత్సవం



16 లో..

# హృదయం.. పదిలం

మన ఆరోగ్యం మన చేతుల్లో
నిత్యం పదుల సంఖ్యలో గుండెపోటుతో మరణాలు
నేడు ప్రపంచ గుండె దినోత్సవం

ఖమ్మం వైద్య విభాగం సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త )
పాశ్చాత్య దేశాల కంటే మన దేశంలోనే గుండె జబ్బుల వృద్ధిరేటు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగించే విషయం. కరోనా కష్టం కాలం నుండి



వ్యసనాలు దూరంగా ఉండాలి : డాక్టర్ సీతారాం నాయక్



బి.పి. షుగరు ఎప్పుడూ అదుపులో వుంచుకోవాలి : డాక్టర్ గిరి సింహారావు



శరీరానికి గంట నడక అవసరం...గుండె నొప్పి వచ్చినప్పుడు సిపిఆర్ చేయాలి : పేర్ల హర్ష తేజ గుండె వైద్యనిపుణులు



# కర్షకుని కన్నీరు

-అరణ్యరోధనగా మారిన పత్తి రైతుల వేదన
-అధిక వర్షాలతో సతమతం
-దిగుబడి లేక రైతుల దిగులు
-మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లుగా సీసీఐ మద్దతు ధర

16 లో..

ఖమ్మం గాంధీచౌక్, ప్రభాతవార్త :
దేశానికి వెన్నుముక అయిన రైతన్నపై ఏదో ఒక గుదిబండ పడుతూనే ఉంటుంది. వర్షాలు సమృద్ధిగా పడినప్పుడు ..



2వ పేజీలో...

## మధిర ఏరియా ఆసుపత్రి చుట్టూ రాజకీయం

మధిర, ప్రభాతవార్త

వైద్య విధాన పరిషత్ కు భవనాన్ని అప్పగించి 9నెలలు
ఆసుపత్రి నడపాలంటే రూ.6.5 కోట్లతో మౌలిక వసతులపై వైద్య విధాన పరిషత్ ప్రతిపాదనలు
రూ.4.02 కోట్లు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం
ప్రస్తుత స్థితిలో ఆస్పత్రి ప్రారంభించలేమంటున్న వైద్య ఆరోగ్యశాఖ



2 లో..

# ధర్మ యుద్ధం.. సక్సెస్

కదం తొక్కిన ఆదివాసీలు
దొడ్డి దారిన ఎస్టీ జాబితాలో చేరిన లంబాడీలు
లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఉద్యమిస్తాం
కోర్టుకు ప్రభుత్వాలు వాస్తవాన్ని సమర్పించాలి
మాజీ ఎంపి సోయం బాపూరావు
ఆదివాసీ ఉద్యమాలకు అండదండగా ఉంటాం -మాజీ ఎంఎల్ఎలు
న్యాయం జరిగే వరకు భారీ శాంతియుత యుద్ధం
రానున్న రోజుల్లో మేడారం, హైదరాబాద్లో భారీ బహిరంగ సభలు
భద్రాచలంలో విజయవంతమైన ఆదివాసీ ధర్మయుద్ధం

భద్రాచలం, ప్రభాతవార్త :
గిరిజన జాబితాలో అక్రమంగా చొరబడ్డ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఆ సమస్య పరిష్కారమయ్యేంత వరకు ఉద్యమిస్తామని మాజీ ఎంపి సోయం బాపూరావు అన్నారు. చట్టబద్దత లేని లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని కోరుతూ గోండ్, కోయ, నాయకపోడు, పర్ధాన్, కొలాం,



ఆంథ్, తోటి, కొండరెడ్డి, చెంచు 9 తెగలు భద్రాచలంలో ఆదివారం చేపట్టిన ధర్మయుద్ధం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆదివాసీలు సుమారు 50వేల మందికి పైగా తరలివచ్చారు. దీంతో పట్టణ పురవీధులన్నీ ఆకుపచ్చని జెండాలతో రెపరెపలాడాయి. డా.బిఆర్ అంబేద్కర్ తో పాటు ఆదివాసీ నాయకులైన కొమరం భీమ్, గంటం

## ధర్మయుద్ధం సక్సెస్

**(మొదటి పేజీ తరువాయి..)**

దొర, మల్లు దొర, అల్లూరి సీతామరాజు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైధానంలో ఏర్పాటు చేసిన సభావేదిక వద్దకు గిరిజన సంప్రదాయ నృత్యాలతో వేలాదిగా ఆదివాసీలు కదిలివచ్చారు. సభ ప్రారంభ సూచితకంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య జ్యోతి ప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో బాపూరావు మాట్లాడుతూ... లంబాడీలు దొడ్డిదారిలో గిరిజన జాబితాలో వచ్చి చేరి నిజమైన ఆదివాసీల హక్కులను, రాజ్యాంగం ప్రకారం అందాల్సిన ఫలాలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. లంబాడీలు గిరిజనులుగా చెలామని అయ్యేందుకు ఎలాంటి చారిత్రక ఆధారాలు లేవని, దీనిని కోర్టులో సవాల్ చేయగా వాదోపవాదాలు సాగుతున్నాయని చెప్పారు. వాస్తవిక ఆధారాలతో ఆదివాసీ నాయకులు న్యాయ పోరాటాలు సాగిస్తున్నారని, ప్రధాని నరేంద్రమోడి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిజాలను చిత్తశుద్ధితో కోర్టుకు సమర్పించాలని కోరారు. మాజీ ఎంపి సీతారామ్ నాయక్ అవకాలు చెవాకులు పేలుతున్నాడని, అడ్డదారిలో తమ హక్కులను అనుభవిస్తూ ఇష్టాను సారంగా పేలితే ఆదివాసీ జనాభా ఇక చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఆదివాసీల్లోనే లంబాడీలకు కోవర్టులుగా పనిచేసే ద్రోహులు ఉన్నారని, అలాంటివారితో తస్మత్ జాగ్రత్త అన్నారు. భద్రాచలంలో మొదలైన ధర్మ యుద్ధం లంబాడీల గుండెల్లో గుబులు పుట్టిస్తోందని, సమస్య పరిష్కారం కాకుంటే ఇదే సూర్తితో రానున్న రోజుల్లో మేడారం, హైదారాబాద్ లో పది లక్షల మందితో సభలు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, రేగా కాంతారావు, తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఆదివాసీలు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇదే విషయాన్ని చర్చిస్తామని పొదెం, బిఆర్ఎస్ అధిష్టానం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినట్లు రేగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తాటి కోయ భాషలో మాట్లాడి అదర్శ్ని అలరిచడంతో పాటు వేదికపై నుండి విల్లంబును ఎక్కిపెట్టి ఆదివాసీల సత్తా చాటుతామంటూ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమలో భాగంగా ఆదివాసీ ఐఖ్యకార్యచరణ కమిటీ చైర్మన్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ... ఇందిరాగాంధీ లంబాడీలను గిరిజన జాబితాలో కలిపారని చెప్పారు. కానీ వారు ఉత్తరాంధ్రా నుండి అనేక కులాల నుండి వలస వచ్చారని, వారు నిజమైన ఆదివాసీలు కానేకాదని, వారివద్ద ఆధారాలుంటే చూపాలని డిమాండ్ చేశారు. సహేతుకమైన ఆధారాలు లేక పోవడంతో రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్నామని, అవసరమైతే ప్రభుత్వాలపై తిరుగుబాటు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. అనంతరం ఉస్మానియా విద్యార్థి జేఏసి నాయకుల మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... అసలైన ఆదివాసీల ఉద్యోగ ఉపాధి అవకాశాలను దొడ్డిదారిన లాక్కుని అనుభవిస్తున్నారని అన్నారు. ఆదివాసీల మనుగడను దెబ్బతీస్తున్న లంబాడీలను వెంటనే ఎస్టి జాబితా నుండి తొలగించాలన్నారు. మైధాన ప్రాంతాల్లో ఉండే గిరిజనేతరులు లంబాడీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మీరు మేలుకోకుంటే రానున్న రోజుల్లో ప్రభుత్వాలు ఏర్పాటు చేసి అందరి ఉనికిని దెబ్బతీస్తారని, ఆదివాసీలు చేస్తున్న న్యాయమైన ధర్మయుద్ధానికి సహకరించాలని కోరారు. లంబాడీ జాబితా నుండి వారిని తొలగించే వరకు ఉద్యమాలు చేస్తూనే ఉంటామని, అవసరమైతే ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న కేటిపిఎస్, బిటిపిఎస్, బిపిఎల్, హెవీవాటర్ ప్లాంట్, సింగరేణి పరిశ్రమలను నిలుపుదల చేస్తామని, గోదావరి నుండి ఇసుక తరలింపును అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. యువత మరింతగా మేల్కోవాలని, మీ తరంతో పాటు మీ ముందు తరానికి అత్యంత ప్రమాదం పొంచి ఉందని, దీనిని తిప్పికొట్టేందుకు ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పొడియం బాలరాజు, కల్లూరి జయబాబు, కొర్సా జేజే రాంబాబు, పూనెం శ్రీనివాస్, తెల్లం వెంకటేశ్వర్లు, తెల్లం రమణయ్య, ముర్రంవీరభద్రం, ముర్ల రమే,వ, కోవా దలవత్‌రావు,తెల్లం సీతమ్మ,పూనెం శ్రీను, పూనెం కృష్ణ దొర పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోరూ.22.14 కోట్లతో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపనలు

**(మొదటి పేజీ తరువాయి..)**

బోనకల్ మండలం నారాయణపురం వద్ద మధిర నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంఖుస్థాపన, ప్రారంభోత్స వాలు చేశారు. బోనకల్ మండలంలో పర్యటనకు వచ్చిన ఆయన కు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వర్చువల్ గా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్స వాలు చేసారు. బోనకల్ చింతకాని మధిర ముదిగొండ మండలాల పరిధిలో రూ 22.14 కోట్ల రూపాయల తో చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన భూమి పూజలు చేశారు. రూ. 333 లక్షల వ్యయంతో రావినూతల నుండి చిన్నబీరవల్లి వయా నారాయణపురం బీటీ రోడ్ నిర్మాణ పనులకు, తూటికుంట్ల ఎస్సీ కాలనీలో రూ. 66 లక్షల వ్యయంతో నిర్మించే అంతర్గత సిసి రోడ్ నిర్మాణ పనులకు, చింతకాని మండలంలో రూ. 695 లక్షల వ్యయంతో మత్కేపల్లి నుండి తిర్లాపురం రోడ్డు పునర్నిర్మాణం పనులు, నాగిలిగొండ ఎస్సి కాలనీలో 85 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, పాతర్లపాడు ఎస్సి కాలనీలో 85 లక్షల వ్యయంతో లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, కోమట్లగూడెం ఎస్సి కాలనీలో 70 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, తిమ్మినేనిపాలెం ఎస్సి కాలనీలో 62 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, చింతకాని ఎస్సి కాలనీలో 44 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, మత్కేపల్లి ఎస్సి కాలనీలో 36 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, నరసింహాపురం ఎస్సి కాలనీలో 18 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రైల్వే కాలనీ నాగులవంచ లో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, తిమ్మినేనిపాలెం లో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులకు, ముదిగొండ మండలంలో వల్లపురం ఎస్సి కాలనీలో 63.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, గోకినేపల్లి ఎస్సి కాలనీలో 44 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, వల్లభి ఎస్సి కాలనీలో 41.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, సువర్ణాపురం ఎస్సి కాలనీలో 34 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, చిరుమర్రి లో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, మధిర మండలంలో సిరిపురం ఎస్సి కాలనీలో 170 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు,నిధానపురం ఎస్సి కాలనీలో 88 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, మహాదేవపురం ఎస్సి కాలనీలో 142 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రాయపట్నం లో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, నిధానపురం, మాటూరు1, మాటూరు3 లలో 36 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన కేంద్రాల నిర్మాణ పనులకు శంఖుస్థాపన, మహాదేవపురం లో 36 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనానికి ప్రారంభోత్స వం చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఏడి అగ్రికల్చర్ విజయ్ చందర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు పాల్గొన్నారు.

## ఎటయ్యిందే గోదారమ్మ ... ఎందుకు మాకీ ఉలికిపాటు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం వద్ద గోదావరి నదీ ప్రవాహం దోబూచుటాడుతుంది. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు 34.8 అడుగుల వద్ద ఉన్న గోదావరి నీటి ప్రవాహం ఉన్నట్టుండి ఒక్కసారిగా ఉధృతంగా ప్రవాహించి శనివారం ఉదయం 6 గంటలకు 46.60 అడుగుల ఎత్తుకు చేరి మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవాహించింది. ఆ తరువాత 4 గంటలు నిలకడగా ప్రవహించిన గోదావరి 11 గంటల నుంచి క్రమంగా తగ్గుముఖం పట్టింది. కాగా రాత్రి 10 గంటలకు 42.90 అడుగులకు చేరి ప్రవాహించడంతో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. ఈ క్రమంగా తగ్గుతూ ఆదివారం ఉదయం 5 42.10 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం మరలా ఉదయం 7 గంటల నుంచి క్రమక్రమంగా పెరుగుతూ వచ్చింది. ఉదయం 9 గంటలకు 42.30 అడుగులకు చేరుకోగా, 10 గంటలకు 42.40 అడుగులు, 11 గంటలకు 42.50 అడుగులు, 12 గంటలకు 42.60 అడుగులు, మధ్యాహ్నాం 1 గంటకు 42.70 అడుగులు, 2 గంటలకు 42.80 అడుగులు, మధ్యాహ్నాం 3 గంటలకు 43 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సాయంత్రం 6 గంటలకు 43.40 అడుగులకు చేరుకోగా, 7 గంటలకు 43.50 అడుగులకు చేరుకుని 9,55,828 క్యూసెక్కుల వరద నీరు దిగువ ప్రాంతానికి పయనమవుతుంది. కాగా ఈ రెండు గోదావరి నీటిమట్టం ఇదే స్థాయిలో కొనసాగుతుందని సంబందిత అధికారులు అంచనాకు వస్తున్నారు. శనివారం రాత్రి ఉన్నట్టుండి హఠాత్తుగా వరద నీరు పోటెత్తడంతో విస్తా కాంప్లెక్స్ వద్ద స్లూయిస్ లీకు కావడంతో వరద నీరు పట్టణంలోకి చేరి అన్నదాన సత్రాన్ని ముంచెత్తింది. ఈ సందర్భంగా తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు విస్తృతంగా అవగాహన



కల్పించారు. ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని, అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లు సంప్రదించాలని కోరారు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో కరకట్టకు ఉన్న స్లూయిస్లకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఇసుక బస్తాలు వేశారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సైతం గజ ఈతగాళ్ళకు, రిస్క్యూ టీంలకు ప్రజలను ఎలా కాపాడాలనే అంశంపై మాక్ డ్రిల్ ద్వారా ఇప్పటికే అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరి నది వద్ద భక్తులు లోతుకు వెళ్ళకుండా మైక్ల ద్వారా హెచ్చరిస్తూ పోలీసులు, గజ ఈతగాళ్ళు ఎప్పటికప్పుడు గస్తే కాస్తున్నారు. సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే గోదావరి పరివాహకమైన పలు చోట్లకు ఎవ్వరూ వెళ్లకుండా పట్టణ సీఐ నాగరాజు పటిష్ట నిషేధ ఆజ్ఞలు విధించారు.

## మధిర ఏరియా ఆసుపత్రి చుట్టూ రాజకీయం

మధిర, ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ కేంద్రంలో గత ప్రభుత్వ కాలంలో మంజూరై సుమారు 34 కోట్ల అంచనా తో నిర్మాణం చేపట్టి పనులు పూర్తిచేసిన ఏరియా ఆసుపత్రి (100 పడకలు) ప్రారంభించాలన్న అంశం ప్రస్తుతం రాజకీయ పార్టీలకు ఉనికి తో కూడిన ప్రచార అస్త్రంగా మారింది... 2009!!14 మధ్యకాలంలో పట్టణంలో ఉన్న ప్రభుత్వ 30 పడగల ఆసుపత్రిని అప్గ్రేడ్ చేసి 100 పడకలుగా చేయాలన్న నాటి డిప్యూటీ స్పీకర్ నేటి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలోచనలకు అప్పటి తెలంగాణ ఉద్యమ పోరాట పరిస్థితులు ప్రతికూలంగా మారాయి... అప్పుడే ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి అంచనాలతో కూడిన ప్రతిపాదనలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ కమిషనరేట్ మరియు మెడికల్ సర్వీసెస్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ప్రతిపాదిత అంచనాలతో నివేదిక అందజేయడం చరిత్ర సాక్ష్యం ... ..ఆ తర్వాత రాష్ట్రము విభజించబడింది. అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేకించి మధిర నియోజకవర్గం లో అభివృద్ధి పథకాల కోసం చేపట్టిన ప్రతిపాదనలో ఫైల్ అన్నింటిని పక్కన పెట్టిన సంగతి కి 2013లోనే రూ.2.35 కోట్లు మంజూరైన పట్టణంలోని ట్యాంక్ బండ్ నిర్మాణం అభివృద్ధి అంశం ఒక మచ్చు తునక మాత్రమే. టిఆర్ఎస్ తొలి ప్రభుత్వ కాలంలో నాటి సీఎం కేసీఆర్ ను ప్రత్యక్షంగా శాసనసభలో ఈ అంశంపై నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై లేవనెత్తిన సందర్భంలో మధిరలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వం సమాధానం చెప్పడం గమనించాల్సి న అంశం. అయితే 2017లో మధిర పట్టణంలో పర్యటించిన నాటి మంత్రి కేటీఆర్ రాష్ట్ర మంత్రులుగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు అన్న విస్తృత ప్రచారం చేయడంతో పాటు ఏర్పాట్లు చేశారు అయితే ఆదిలోనే హంసపాదు అన్న రీతిలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాకపోగా, ఆ ప్రతిపాదనే లేకపోవడం గుర్తించాల్సి న అంశం. తిరిగి రెండోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2020!!21లో మరో మారు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేకించి ప్రభుత్వ ఆసుపత్రి కోర్టు భవనాలు అంశాలను క్రోడీకరిస్తూ సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్క ప్రభుత్వాన్ని నిలదీయడంతో స్పందించిన నాటి సీఎంకేసీఆర్ 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు నాటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రకటన చేయడం తెలిసిందే. ఈ క్రమంలో రూ.34 కోట్ల అంచనా తో 2021 సెప్టెంబర్ 16న ప్రభుత్వం జీవో విడుదల చేసింది. 2022 జనవరి 28న శంకుస్థాపన భూమి పూజలు చేయించిన ప్రభుత్వం నిర్మాణాన్ని చేపట్టింది. 2023 మార్చిలోగా పూర్తి కావలసిన ఈ భవన నిర్మాణం ఆలస్యమైంది. ఆగమేఘాల మీద పూర్తి చేసి ఓపెనింగ్ చేసి క్రెడిట్ ను తమ ఖాతాలో వేసుకోవాలన్న స్థానిక టిఆర్ఎస్ ప్రజాప్రతినిధితో పాటు జిల్లా మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్ కుమార్ గుత్తేదారుపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఎన్నికల కోడ్ వచ్చేనాటికి భవనం పూర్తి కాకపోవడంతో, ఇంకా పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తికాని మరో భవనం మినీ స్టేడియాన్ని గంటల వ్యవధిలో ప్రారంభం చేయడం జరిగిపోయింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడడం ఏరియా ఆసుపత్రి భవనానికి సంబంధించి ఏర్పాట్లు ఇతర అంశాలపై దృష్టి సారించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికార యంత్రంగానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాగా, ఆస్పత్రి భవన నిర్మాణం అవసరమైన స్ట్రక్చర్ ప్లాన్ ప్రకారం భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్ భవనాన్ని2024 నవంబర్లో టీజీ ఎం ఎస్ ఐడి సి ద్వారా వైద్య విధాన పరిషత్ కు అప్పగించారు. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ పూర్తిదశలో ఉండగా ప్రభుత్వం మంజూరు చేసిన 4.02 కోట్లకు అదనంగా సిబ్బంది క్వార్టర్ల నిర్మాణానికి మరో 2 కోట్ల రూపాయలు బడ్జెట్ విడుదల కావలసి ఉంది. ఈ పనులు పూర్తి చేసి పూర్తిస్థాయిలో ప్రజలకు అన్ని విభాగాల వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చేందుకు డిప్యూటీ సీఎం నేతృత్వంలో చర్యలు కొనసాగుతున్నాయనేది వైద్యశాఖ కమిషనర్ వెల్లడించిన సమాచారం... పార్టీలకు ప్రచారస్త్రంగా ఏరియా ఆసుపత్రి మారిన వైనంమధిర వంద పడకల ఆసుపత్రి ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ కి వామపక్ష పార్టీ సిపిఎంకు ప్రచారస్త్రంగా మారింది. పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి జరగని పరిస్థితి. అదే క్రమంలో చట్టసభలో సీఎల్పీ నేతగా ప్రభుత్వాన్ని నిలదీసిన క్రమంలో మంజూరైన ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ప్రజలకు అందుబాటులో లేకుండా నియోజకవర్గానికి బాధ్యులుగా ఉన్న ప్రజా ప్రతినిధి ఏకపక్ష విధానాలతో అనాలోచితంగా చేసిన స్థల ఎంపిక వివాదాస్పదంగా జరిగిందని చెప్పవచ్చు. నిజానికి ప్రతిపాదనలు పెట్టిన తక్షణమే రూ.4.02కోట్లు మంజూరు చేయడం జరిగినప్పటికీ ఈ విషయమై ఆ శాఖ ద్వారా ప్రజలకు మీడియా ద్వారా వెల్లడించేందుకు ముందుకు రాకపోవడం బాధ్యతారాహిత్యమే.గంగా రూ 4.02 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. సిబ్బంది నర్సుల నివాస గృహాల కు సంబంధించి, ఇతర అంశాలకు సంబంధించి రూ.2 కోట్ల నిధులు మంజూరు కావలసి ఉంది. ఇంకా వైద్యులు సిబ్బంది కేటాయింపులూ జరగాల్సి ఉందిమధిర నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు పేరుతో అమలులో ఉన్న ఏరియా ఆసుపత్రి భౌతికంగా అందుబాటులోకి రాకున్నా, ప్రతిపాదించిన సిబ్బందిలో కొంతమందిని కేటాయించి డిహెచ్ పరిధి నుండి వైద్య విధాన పరిషత్ పరిధిలోకి ఆసుపత్రిని మార్చారు. సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ(1) తో పాటు సివిల్ సర్జన్ స్పెషలిస్ట్(6) డిప్యూటీ సివిల్ సర్జన్ డిప్యూటీ డెంటల్(1) సర్జన్ అసిస్టెంట్ సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (29) జీడీఎమ్ఓ (6) మొత్తం 52 పోస్టులకు గాను 9 పోస్టులు మాత్రమే భర్తీ చేయడం జరిగింది. అలాగే నర్సింగ్ స్టాప్ 35 మందికి గాను 17 మందిని పారామెడికల్ స్టాఫ్ 11 మంది గాను ఐదుగురిని మినిస్టీరియల్ స్టాఫ్ 5 మందికి గాను ఇరువురిని మాత్రమే కేటాయించారు. ఆస్పత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత నిర్దేశించి ప్రతిపాదించిన వైద్యులతో పాటు సిబ్బందిని నియమించడం జరుగుతుందని వైద్య శాఖ ఉన్నతాధికారులు వెల్లడించడం జరిగింది. ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు చర్యలుఅప్గ్రేడ్ గా మారినప్పటికీ పాత భవనాలలోనే వైద్య సేవలను అందిస్తున్న క్రమంలో మంజూరైన వైద్యులతో పాటు సిబ్బంది పర్యవేక్షణలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆస్పత్రి సూపరిండెండెంట్ డాక్టర్ కనకపుడి అనిల్ కుమార్ తెలిపారు.

# ఆర్ టి ఎస్ ఎస్ సబ్ స్టేషన్ లో ఐదు లక్షలు విలువ చేసే కాపర్ వైర్ మాయం

**⁃ పోలీస్ స్టేషన్లో, ఆర్ పి ఎఫ్ కు ఫిర్యాదు చేసిన సూపర్వైజర్లు. పరిశీలించిన ఆర్పిఎఫ్ పోలీసులు ఆటోలో తరలించినట్లు ఆనవాళ్లు..గుర్తింపు...**

*చంద్రుగొండ ప్రభాతవార్త*

చంద్రుగొండ మండలములో దొంగలు రాను రాను వేలల్లో నుండి లక్షలలో దోచుకునే స్థాయికి ఎదిగి రాను రాను వారు ఆడిందే ఆట పాడినదే పాట అన్నట్టుగా ఇండ్లలో మొదలైన చోరీల నుండి మోటర్ సైకిల్లు రైతుల వ్యవసాయ పనిముట్లు విద్యుత్ వైర్లు. విద్యుత్ మోటర్లు.



విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో ఉన్న రాగి వైర్లను దొంగిలిస్తున్న దొంగలు మరో అడుగు ముందుకేసి ఏకంగా చంద్రు గొండ ఆర్ టి ఎస్ ఎస్ 132/25( సబ్ స్టేషన్ లో 5 లక్షల రూపాయల విలువ చేసే 350 మీటర్ల 450 కేజీల కాపర్ వైరు దొంగిలించే స్థాయికి ఎదిగారు అంటే నిఘ పెట్టవలసిన పోలీసులు నిద్ర పోతున్నారు .కనీసం చంద్రుగొండ ప్రధాన కూడల లోనైన నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తారా అంటే అది చేయరు దీంతో దొంగలు మండలంలో ఎక్కడైనా సరే అవలీలగా దొంగతనాలు చేస్తూ పెద్దలు చెప్పినట్లుగా పిల్లి గుడ్డిది అయితే ఎలుక ఎక్కిరిచ్చినట్లుగా చంద్రుగొండ పోలీసులు పనితీరు ఉన్నట్లు తెలుస్తుంది

నిరక్ష్య పోలీసులను చూసిన మండల ప్రజలు చిన్న చిన్న దొంగతనాలు అయితే ఫిర్యాదు చేయడమే మానేశారు మరికొందరు అయితే పోలీసులు ఆశ్రయించిన



ఉపయోగం లేక పోగా ఖర్చులయితాయి అంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడమే మానేస్తున్నారు ..... అని పలువురు ఆరోపిస్తున్నారు ఇకపోతేచంద్రుగొండ పోలీస్ స్టేషన్ కు కిలోమీటర్ దూరంలో ఉన్న రైల్వే స్టేషన్ ప్రక్కనేఆర్ టి ఎస్ ఎస్ సబ్ స్టేషన్ లో శనివారం అర్ధరాత్రి తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు లోనికి ప్రవేశించి ఐదు లక్షల విలువ చేసే కాపర్ వైర్ను దొంగలించిన ఘటన చోటు చేసుకున్నది...సూపర్వైజర్ రాజేష్ నరసయ్య తెలిపిన వివరాలు ..చంద్రుగొండ ఆర్ టి ఎస్ ఎస్ సబ్ స్టేషన్ నిర్మాణ పనుల ను హైదరాబాదుకు చెందిన ఓ కంపెనీ పనులు చేపడుతున్న క్రమంలో సభ స్టేషన్ లోవాడే అందుకు కాఫర్ వైర్ డ్రమ్ములను నిల్వ ఉంచారు వాటిని గమనించిన దొంగలు శనివారం రాత్రి సభ స్టేషన్కు ఏర్పాటుచేసిన ఇనుప కంచెను కట్టర్ తో కట్ చేసి లోనికి ప్రవేశించి సుమారు 350 మీటర్ల పైగా అత్యంత విలువైన కాపర్ వైర్ను కట్ చేసుకుని తీసుకుపోయే క్రమంలో ప్రక్కనే ఉన్న రైల్వే ట్రాక్ ల పై లాగడంతో కొంత సేపు సిగ్నల్స్ కూడా పోయినట్లు తెలుస్తుంది ట్రాక్ ప్రక్కనే కాపర్ వైర్ ని ముక్కలుగా కట్ చేసి ట్రాక్ ప్రక్కన కొంత దూరం మోసు కుంటూ వెళ్లి ముందుగా రైల్వే అండర్ బ్రిడ్జి ప్రక్కనే ఆటోని సిద్ధంగా ఉంచి దానిలో తరలించినట్లు ఆనవాళ్ల గుర్తించినట్లు తెలుస్తుంది

ఆదివారం ఉదయాన్నే సబ్ స్టేషన్ ఇనుప కంచన తొలగించి కాపర్ వైర్లు దొంగిలించినట్లు గుర్తించిన వాచ్మేన్ వెంటనే సూపర్వైజర్ రాజేష్ నరసయ్య కు సమాచారం ఇవ్వడంతో స్థానిక పోలీస్ స్టేషన్ల తో పాటు ఆర్ పి ఎఫ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆర్ పి ఎఫ్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దొంగలు లోనికి ప్రవేశించిన స్థలాన్ని పరిశీలించి కాపర్ వైర్ దొంగిలించిన తీరును క్షుణ్ణంగా పరిశీలించుకుంటూ రైల్వే ట్రాక్ పక్కనే ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్దకు వెళ్లి ఆక్కడినుంచి వాహనంలో తరలించినట్లు గుర్తించారు ఇదే విషయం సబ్ స్టేషన్ లో ఆర తీయగా గతంలో సభ స్టేషన్ నిర్మాణ మొదటి దశలో నిర్మాణ చేస్తున్న క్రమంలో చంద్రుగొండ శివారులో నిల్వ ఉంచిన మరో ఐదు లక్షల విలువచేసే కాపర్



డ్రమ్ము దొంగతనానికి గురైనట్లు తెలిపారు ...ఇకపోతే శనివారం రాత్రి జరిగిన దొంగతనాన్ని పరిశీలిస్తూ చుట్టూ హై టెన్షన్ విద్యుత్ సరపర ప్రధాన ద్వారం తప్ప లోపలికి ప్రవేశించే అవకాశం ఉండదు అయిన ఈ దొంగలకి అనుభవం అయిన ఉండాలి లేక విద్యుత్ పనిపై అనుభవం ఉన్న వారైనా అయి ఉండాలని . ప్రక్కనే ఉన్న రావికంపాడు గ్రామానికి చెందిన కొందరిని అనుమానిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం ఇప్పటికైనా చంద్రుగొండ పోలీసులు మండలంలో జరుగుతున్న దొంగతనాలపై దృష్టి సారించి అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారుఇప్పటికే పదుల సంఖ్యలో మోటార్ సైకిల్ మండల కేంద్రం ప్రధాన జాతీయ రహదారు వెంట దొంగతనానికి గురయ్యాయి జిల్లా అధికారులు స్పందించి చంద్రగుండపై దృష్టి సారించాలని వాహనాలు పోగొట్టుకున్న యజమానులు వేడుకుంటున్నారు

# గ్రూప్ 2 ఫలితాల్లో ముగ్గురికి ఉద్యోగాలు

## ఇద్దరు అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, ఒకరు ఎంపిఓ

*తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

గ్రూప్ 1 ఫలితాల్లో తల్లాడ మండలం నుంచి ముగ్గురు సత్తా చాటగా ఆదివారం ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో కూడా ముగ్గురు ఉద్యోగాలు సాధించారు. తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురం కు చెందిన మండల బీఆర్ఎస్



అధ్యక్షుడు రెడ్డెం వీరవెూహన్ రెడ్డి కుమారుడు ఎంపిఓగా ఉద్యోగం సాధించారు. హైద్రాబాద్లోని చుక్కా రామయ్య కళాశాలలో ఇంటర్ చదివి, ఇంజనీర్ విద్య బిట్స్ ఫిలానీ రాజస్థాన్లో పూర్తి చేశారు. గ్రూప్ 1 పోస్ట్ కోసం కఠోర శ్రమ చేసినా ఫలితం దక్కలేదు. ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో రామకోటారెడ్డి ఎంపిఓ పోస్టు దక్కించుకోవడంతో పలువురు అభినందనలు తెలిపారు.

**అసిస్టెంట్ రిజిస్ట్రార్గా దుగ్గిదేవర వెంకట్...**



మండల పరిధిలోని మల్లవరంకు చెందిన దుగ్గిదేవర వెంకటేశ్వరరావు గ్రూప్ 2 ఫలితాల్లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ అండర్ ద కంట్రోల్ ఆఫ్ కమీషనర్ ఫర్ కోఆపరేటివ్ రిజిస్ట్రార్ ఉద్యోగం సాధించారు. వెంకట్ విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయంలో ఏడిఏగా పనిచేస్తున్నారు.గతంలో పలు ఉద్యోగాలు వచ్చినా గ్రూప్ 1 పోస్ట్ సాధించడం కోసం తీవ్రంగా కృషి చేసినా ఫలితం దక్కక పోవడంతో గ్రూప్ 2 పరీక్షల్లో ఎంపికై సత్తా చాటారు. తండ్రి చిన్నతనంలోనే చనిపోయినా ప్రోత్సాహంకు తోడు వెంకట్ కష్టపడి చదివి, గ్రూప్ 2 కు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

**అసిస్టెంట్ రిజిస్ట్రార్గా ఎక్కిరాల ప్రశాంత్...**

గ్రూప్ 2 ఫలితాల్లో పినపాకకు చెందిన ఎక్కిరాల ప్రశాంత్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఉద్యోగంకు ఎంపికయ్యారు. ప్రశాంత్ కూడా కష్టపడి చదివి గ్రూప్ 2లో ఉద్యోగం సాధించడం పట్ల ఎంఆర్పిఎస్ మండల కమిటితో పాటు పలువురు అభినందనలు తెలిపారు. ఏదిఏమైనా గ్రూప్ 2లో కూడా మండలం లోని యువత సత్తా చాటడం అభినందనీయం.



## ఇసుక లారీ పట్టివేత

*దమ్మపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పోలీస్లు దాడి చేసి పట్టుకున్నారు. మండలంలోని ముష్టి బండ గ్రామంలో ఎస్ఐ సాయి కిషోర్రెడ్డిఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగాసరిహద్దులు దాటిస్తున్న ఇసుక లారీని పట్టుకొని స్టేషన్కు తరలించారు.లారీ డ్రైవర్, లారీ ఓనర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.20టన్నుల ఇసుక విలువ రూ.20వేలు ఉంటుందని పోలీస్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



*ుపెనుబల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామం వద్ద ఆదివారం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. లంకపల్లి గ్రామానికి చెందిన నీలాల అప్పయ్య పల్లెవాడ రోడ్డు నుంచి లంకపల్లి సెంటర్ వైపు వస్తుండగా లారీ ఢీకొనడంతో అప్పయ్య కాలు నుజ్జునుజ్జయింది. అటుగా వస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ లు ఆగి క్షతగాత్రుడిని పరామర్శించి, స్థానిక పోలీస్ లకు, అంబులెన్స్ కు సమాచారమిచ్చి వెంటనే మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆసుప్రతికి ప్రభుత్వాసుపత్రికి పంపించారు. ఎమ్మెల్యే దంపతులు దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేయించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## కోట మైసమ్మ తల్లి ఆలయంలో అన్నదానం



*తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

తల్లాడలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నంబూరి మోహన్రావు ప్రారంభించగా మహిళలు భగవద్గీత పారాయణం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేతేపల్లి భాస్కరరావు, లగడపాటి నెహ్రూ, మాధవి, దగ్గుల నారాయణరెడ్డి, వేమిశెట్టి శంకర్ పాల్గొన్నారు.

## వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా కాపా బాధ్యతలు స్వీకరణ

*తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



తల్లాడ, వైరా, కొణిజర్ల మండలాలకు విస్తరించిఉన్న వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మొదటి నుంచి కాపా కుటుంబం కాంగ్రెస్కు విధేయుడిగా ఉంటూ గత ఐదారు సంవత్సరాల నుంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న కాపా సుధాకర్ అభ్యర్థిత్వాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రతిపాధించగా మార్కెటింగ్ శాఖ నుండి ఉత్తర్వులు రాగా, ఆదివారం వైరా మార్కెట్ కమిటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

# డిగ్రీ కళాశాల మంజూరుకు అడ్వకేట్ సతీష్ కృషి

**-త్వరలో చర్ల కళాశాల మంజూరు**

**-తీరనున్న విద్యార్థుల కష్టాలు**



చర్ల, సెప్టెంబరు 28 ( ప్రభాతవార్త ) :

చర్ల మండలంలో డిగ్రీ కాళాశాల లేక సుదూర ప్రాంతమైన భద్రాచలం వెళ్లి చదువుకోలేని ఎందరో ఈ ప్రాంత విద్యార్థుల ఇంటర్మీడియట్ విద్యతోనే చదువులకు స్వస్తి పలుకుతున్నారు. విద్యార్థుల అవస్థలను సహచరుల ద్వారా తెలుసుకున్న చర్ల వాసి దివంగత సివికే రావు తనయుడు హైకోర్టు అడ్వకేట్ సి.హెచ్ సతీష్ కుమారు కళాశాల ఏర్పాటు గత కొంతకాలంగా కృషిచేస్తున్నారు. నేడు స్వగ్రామం అయిన చర్లకు వచ్చిన ఆయన డిగ్రీ కళాశాల విషయంపై పాత్రికేయులతో చర్చించారు. కళాశాల ఏర్పాటుకు ఆయన చేసిన కృషిని వివరించారు. దాదాపు తొంబై శాతం డిగ్రీ కళాశాల ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని ప్రిన్సిపల్ సెక్రటరీ ద్వారా ముఖ్యమంత్రి వద్దకు ఫైల్ వెళ్లాల్సి ఉందని త్వరలోనే ఆ పనిసైతం పూర్తి చేయించి డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థులు పడుతున్న అవస్థలను గుర్తించి వృత్తిరిత్యా ఎంత బిజీ ఉన్నా దీని కోసం సమయం కేటాయించడం అభినందనీయం అని ఆయన్ను పలువురు పెద్దలు కొనియాడారు. ఈ సమావేశంలో నల్లపు దుర్గా ప్రసాద్, కొవ్వూరు వెంకట్రావు, తడికల లాలయ్య, సి.సెచ్ మురళీకృష్ణ, చీమకుర్తి భద్రం, సాయిచరణ్, కిషోర్, పాత్రికేయులు పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి సేవలు అమోఘం

**-జీయర్ మఠం అధ్యక్ష, కార్యదర్శులు గట్టు వెంకటాచార్య,ఎన్.**

**సి. హెచ్. చక్రవర్తి**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

గ్రీన్ భద్రాద్రి, జీయర్ మఠం వికాస తరంగిణి వారి ఆద్వర్యంలో భద్రాచలం పట్టణం లోని సరస్వతి శిశు మందిర్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీయర్ మఠం అధ్యక్ష, కార్యదర్శులు గట్టు వెంకటాచార్య, ఎన్ సి. హెచ్. చక్రవర్తి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఒకప్పుడు చెట్లు నరికివేతకు గురై భద్రాచలం కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయిందని, గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా పెద్ద పెద్ద మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ నేడు భద్రాచలం పచ్చని భద్రాద్రిగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రిదేనని, భద్రాచలం పట్టణ ప్రజలకు, సీతారాముల దర్శనార్థం విచ్చేయు భక్తులకు చల్లటి మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించిన ఘనత గ్రీన్ భద్రాద్రిదేనని, భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని, భద్రాచల పట్టణాన్ని మనందరం కలిసి హరిత భద్రాద్రిగా మారుద్దామని, తమ యొక్క సహాయ సహకారాలు గ్రీన్ భద్రాద్రికి ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో.ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, తాళ్లపూడి రాము, ఇ.రంగారెడ్డి, గుడికందుల నాగేశ్వరరావు , వనజా రామం, సరస్వతి శిశుమందిర్ ప్రిన్సిపాల్ గీత, తాతోలు దుర్గాచారి, నాగేంద్ర ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలకు రేబీస్ టీకాలు వేసే కార్యక్రమం విజయవంతం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రపంచ రేబీస్ దినోత్సవంను సందర్భంగా, పశువైద్య కేంద్రం దుమ్ముగూడెంలో డా. ఎన్. లిఖిత్ ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు రేబీస్ వ్యాధి గురించి పూర్తి వివరాలు తెలియజేశారు. కుక్కలు, పిల్లులు మరియు ఇతర పెంపుడు జంతువులకు తప్పనిసరిగా రేబీస్ టీకాలు వేయించుకోవాలని, ఇలా చేస్తే రేబీస్ వ్యాధిని నివారించవచ్చని డా. లిఖిత్ తెలిపారు. అలాగే రేబీస్ వ్యాధి మనిషికి కూడా ప్రాణాపాయం కలిగించగలదని, కాబట్టి పెంపుడు జంతువుల యజమానులు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా టీకాలు వేయించడం చాలా అవసరమని సిబ్బంది ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక గ్రామస్థులు చురుకుగా పాల్గొని, రేబీస్ నివారణకు సంబంధించిన సూచనలను తెలుసుకున్నారు.

## నేడు జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామంలో సీపీయం పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ .. ఇసుక లారీల వలన పాడైపోయినటువంటి ప్రధాన రహదారికి నిధులు కేటాయించాలని వెంటనే మరమ్మతులు చేయాలని, సోమవారం ములకపాడు సెంటర్ నుండి ఉదయం ఎనిమిది గంటలకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభం అవుతుందని, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగుతుందని, ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజలు వివిధ రాజకీయ పార్టీలకు అతీతంగా వందలాది మంది ప్రజలు పాల్గొనాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, ఎంబి నర్సా రెడ్డి, కొల్లగాని బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, గడ్డం స్వామి, మర్మం చంద్రయ్య, బండారు శరత్ బాబు, కొర్సా చిలకమ్మ, సున్నం గంగ, మచ్చా రామారావు, పాల్గొంటారు ఈ జనరల్ బాడీ పాల్గొన్నవారుకూరం వీరభద్రం, వీర్రాజు, జోగారావు ,సున్నం వెంకటేశ్వర్లు, రాంబాబు, వరస మల్లేష్, కారం సందీప్, సురేష్, గణేష్, కారం వెంకటేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## హీరో బాలకృష్ణ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నాగరాజుకు ఆదివారం భద్రాచలం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాళ్లూరు చిట్టిబాబు హిందూపూర్ శా సనసభ్యులు నందమూరి బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రెడ్డిపాలెం చెందిన బిజ్జం వెంకటేశ్వర రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో బాలకృష్ణని కాల్చి వేయాలని కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అతనిపై విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంటు ఉపాధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, సొసైటీ అధ్యక్షులు అభినేని శ్రీనివాసరావు, నూతలపాటి దాసయ్య, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు సేవించి మహిళ మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని బొజ్జికుప్ప గ్రామానికి చెందిన కొమరం రమణ (45) అనే మహిళ పురుగుమందు సేవించి మృతి చెందింది. మృతురాలు రమణ కొన్ని రోజులగా మానసిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు సేవించగా అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన దుమ్ముగూడెం మండలంలో ఆదివారం వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే .. మండల పరిధిలోని చిన్నఆర్లగూడెం గ్రామానికి చెందిన కొమరం జగదీష్ (25) సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై బయలుదేరి వెళ్తుండగా నారాయణరావుపేట వెళ్ళేమార్గంలో అడవిరామవరం గ్రామశివారులో అతివేగంగా మారాయిగూడెం వైపు నుంచి లక్ష్మీనగరం వస్తున్న ఆటో ఢీ కొట్టింది. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు క్షతగాత్రుడైన జగదీష్‌ను మెరుగైన వైద్యం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికు తీసుకువెళ్ళగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




## విజయలక్ష్మిగా దర్శనమిచ్చిన పర్ణశాల శ్రీలక్ష్మీ అమ్మవారు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన దుమ్ము గూడెం మండలం పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. ఈ తరుణంలో ఆరవ రోజైన ఆదివారం శ్రీ లక్ష్మిఅమ్మవారు విజయలక్ష్మి అలం కారంలో భక్తులకు దర్శన మిచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు లక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయానుసారంగా నిర్వహించారు. కుంకుమార్చనలో మహిళా భక్తులు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. కార్యక్రమంలో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్, ఆలయ అర్చకులు కోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, నరసింహాచార్యులు, వెంకటాచార్యులు పాల్గొన్నారు. కాగా నేడు శ్రీలక్ష్మి అమ్మవారు ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆది వారం విజయవాడలో ని సుందర య్యనగర్ కాలనీకు చెందిన శ్రీమన్నారాయణమూర్తి అనే భక్తుడు రూ.77,440ల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం ఈయన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఎస్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ గుంజా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వీరలక్ష్మిగా దర్శనమిచ్చిన శ్రీమహాలక్ష్మి అమ్మవారు

భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలో గల బ్రాహ్మణవీధిలోని విశ్వక్సేన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారం మండపం వద్ద శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఆదివారం అమ్మవారు వీరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండపం వద్ద అనేక మంది మహిళా భక్తులు కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా పట్టణ ప్రముఖ వైద్యుడు డా.ఏ.రమేష్‌చంద్ర అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు, విశ్వక్సేన ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఘనంగా యాసా కొండలరావు నాల్గవ వర్ధంతి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు నివాళి**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 :**

దాదాపు పాతికేళ్ల పాటు సిపిఎం పార్టీలో కీలకంగా పనిచేసి, మండల కార్యదర్శిగా, మాజీ ఎంపీటీసీగా, పార్టీతో పాటు ప్రజలకు సేవలు అందించిన దివంగత నాయకులు యాసా కొండలరావు నాలుగవ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం జూలూరుపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హాజరై కొండలరావు స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకునిగా, ప్రజా ప్రతినిధిగా పేదలకు నిరంతరం సేవ చేసేందుకు పరితపించిన గొప్ప వ్యక్తి కొండలరావు అని కొనియాడారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం పోరాటం సాగించిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్, దివంగత నేత కొండలరావు తనయుడు, ఎస్సై యాసా నందీప్, మండల నాయకులు గడిదేసి కనకరత్నం, ఊడల వెంకటేశ్వర్లు, పద్దం సుగుణరెడ్డి బోయిన గోవిందు, వల్లమల చందర్ రావు, బానోతు మధు, జల్లి రాధాకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో బతుకమ్మ సంబరాలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్28:**



విజయదశమి పర్వదినం సందర్భంగా దిశ ఉమెన్స్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో ఆదివారం బతుకమ్మ సంబరాలను తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి దంపతులు హాజరై బతుకమ్మ ఆట, పాటల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిశ ఉమెన్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఫౌండర్ వాసర్ల నాగమణి హాజరై ఎస్సై దంపతులను సన్మానించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆడపడుచులకు ఎస్ఐ రవి బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల దిశ అధ్యక్షులు రేవతి, మాధవి, కోడెం సీతాకుమారి, నిర్మల, లక్ష్మి పాల్గొన్నారు.

# జడ్పీటీసీ, ఎంపీటీసీ రిజర్వేషన్లలో షెడ్యూల్ కులాలకు తీవ్ర అన్యాయం

**- పూల రవీందర్**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



జిల్లాలో స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ రిజర్వేషన్ ప్రక్రియలో బీసీ ల రిజర్వేషన్ ల విషయం లో 2024 లో చెపట్టిన కులగణన ఆధారంగా 42 శాతం ఇస్తే,ఎస్సీ లకు మాత్రం 2011జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ కేటాయించడం దుర్మార్గం అని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ అన్నారు. తమకు ఉన్న 15 శాతం రిజర్వేషన్ నిన్న ప్రకటించిన స్థానిక రిజర్వేషన్ లలో కనపడలేదు అని జిల్లా మొత్తం 22 జడ్పీటీసీ లకు గాను 1జడ్పీటీసీ,ఎంపీపీ అయితే అసలే లేదు , జిల్లా మొత్తం 233 ఎంపీటీసీ లకు గాను 5 ఎంపీటీసీ లు కేటాయించడం ఏ ప్రాధిపదికనా చేసారో చెప్పాలి. భారత రాజ్యాంగం ఒకరికి ఒకలా ఇంకొకరికి ఇంకోలా ఉండదు అని అందరికి సమానమే అని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎలక్షన్ లలో ఓటమి భయంతో ఇటువంటి కుట్రలు పన్నుతున్నదని దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారు. అని ఇకనైనా షెడ్యూల్ కులాలు విషయం లో ప్రభుత్వం ఆలోచన చేయాలి అని లేని పక్షంలో స్థానిక ఎలక్షన్ లలో కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదు అని హెచ్చరించారు.

# కరూర్ రోడ్ షోలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**



తమిళనాడు లో శనివారం కరూర్ టీవీకె పార్టీ చీఫ్ విజయ్ ప్రచార సభలో తొక్కిశాలట ఘటన తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందని రాష్ట్ర మైనార్టీ నాయకులు డా.నయీమ్ ఖురేషి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమిళ వెంట్రి కలగం పార్టీ అధినేత నటుడు విజయ్ కరూర్ లో నిర్వహించి రోడ్ షో కు నాలుగు గంటలు ఆలస్యంగా రావటంతో అధిక సంఖ్యలో అభిమానులు కదిలి రావడం తో ఘోర తొక్కిసలాట జరిగిందని మహిళలు, చిన్నారులుతో కలిపి 40 మంది మృతి చెందడం చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించిన డీఎస్పీ రహిమాన్

**చుంచుపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ నందుగల చింతలచెరువు దగ్గర ఏర్పాటుచేసిన బతుకమ్మ ఘాట్ ను కొత్తగూడెం డిఎస్పి రహిమాన్ పరిశీలించారు . ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... మహిళలకు ఇబ్బంది లేకుండా లైటింగ్ , వాహనాల పార్కింగ్ స్థలం , మహిళలకు ఇబ్బంది లేకుండా సకల ఏర్పాట్లు చేయాలని ఆయన పంచాయతీ సిబ్బంది , పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు . ఈ కార్యక్రమాలు సీఐ , ఎస్ ఐ, గ్రామ పెద్దలు వాసిరెడ్డి మురళి , పంచాయతీ గుమస్తా రామకృష్ణ , పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

# అట్టహాసంగా బతుకమ్మ వేడుకలు..

**కొత్తగుడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాకుండా తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, మహిళల సామాజిక కలయికను ప్రోత్సహించే ఆచారంగా నిలిచిందని జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగిన వెన్నముద్ద బతుకమ్మ ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, పూలతో అలంకరించిన గౌరమ్మకు పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలలో భాగంగా ఇంటర్మీడియట్ శాఖ విద్యాశాఖ, ఆధ్వర్యంలో ఈ వేడుకలను విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన బతుకమ్మ పండుగలో గౌరమ్మకు పూలతో పూజించడం ప్రధాన ప్రత్యేకత అని, ఇతర పండుగల మాదిరి నైవేద్యాలకన్నా పూలనే సమర్పించడం బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపును కల్పిస్తుందని పేర్కొన్నారు. పూలను పూజించే మన సంస్కృతి గొప్పదని ఆమె అన్నారు. స్త్రీల ఐక్యత, కుటుంబ సఖ్యతకు ప్రతీకగా నిలిచే వెన్నముద్ద బతుకమ్మలో చిన్నారులు, మహిళల ఉద్యోగులు పాటలు పాడి, ఆటలాడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ వేడుకల్లో జి ఈ సి ఈ ఓ అన్నామని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ములకలపల్లి ప్రిన్సిపల్ కల్పన, విద్యాశాఖ అధికారి కార్యాలయం సిబ్బంది, మరియు కస్తూరిబా గాంధీ విద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ శాస్త్రీయ ఆలోచనలు నేటితరానికి స్ఫూర్తి

**- దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన అమరులను విస్మరిస్తున్న కేంద్రం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



దేశ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి స్వాతంత్రోద్యమంవైపు నడిపించిన భగత్ సింగ్ నేటి తరానికి స్ఫూర్తి అని, అయన శాస్త్రీయ ఆలోచనల ఆచరిస్తూ యువత మేల్కొనాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్ర పాఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ లెనిన్ ఆలోచనలను పుణికిపుచ్చుకుని జాతీయోద్యామాలను నడిపించాడని, భగత్ సింగ్ తన రచనలలో ఖినేను నాస్తికుడిని ఎందుకు?ఖి వంటి వ్యాసాల ద్వారా కేవలం దేశభక్తి మాత్రమే కాదు, శాస్త్రీయ దృక్కోణం, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల తన కట్టుబాటు స్పష్టంగా తెలియజేస్తాయన్నారు. తాను ఉరికంబం ఎక్కేముందు సైతం లెనిన్ రచనల చదివేందుకు అవకాశం ఇవ్వాలని కోరిన నికార్సైన దేశభక్తుడని అన్నారు. స్వతంత్ర పోరాటంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను కేంద్రం దేశభక్తులుగా చిత్రీకరిస్తూ దేశంకోసం ప్రాణాలర్పించిన వారిని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మోడీ పాలన నాటి బ్రిటీష్ తెల్లదొరల, రజాకార్ల పాలనను తలపిస్తోందని, చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ నిరంకుషపాలనను కొనసాగిస్తున్నారని, మరోవైపు ప్రజలు నిర్మించుకున్న 400కు పైగా ప్రభుత్వ సంస్థలను ఆదానీ, అంబానీలాంటి కుభేరులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28:**



ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. అమరుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె చాంద్ పాషా, నాయకులు నవీన్, రామ్, గణేష్, సాయి తేజ,హేమంత్ నాయక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా 7వ రోజు అమ్మవారి ఉత్సవాలు

**- శ్రీ చండీదేవి అలంకారములో భక్తులకు దర్శనం**

**పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



పాల్వంచ మండలం, కేశవాపురంజగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఈ నెల 22వ తేదీన ప్రారంభమైన ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్సవాలలో భాగంగా 7వ రోజున ఋత్వికులు, దేవస్థాన అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రాతః కాలార్చన, శ్రీ లక్ష్మీగణపతి అనుష్టానములు, వేదపారాయణ, నవగ్రహజపములు, శ్రీ సూక్త మన్య సూక్తపారాయణములు, సప్తశతి పారాయణము, శ్రీచక్రార్చన, సూర్య నమస్కారములు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, రుద్రహోమం నిర్వహించబడినది. ఉదయం నవగ్రహపూజలు నిర్వహించనైనది. ఆదివారం సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు, భవానీలు అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుని, తీర్థప్రసాదములను స్వీకరించినారు. అదే విదంగా చండీహోమం, లక్షకుంకుమార్చన కార్యక్రమమం నిర్వహించబడినది. దేవస్థాన ధర్మకర్తల



మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి పెండ్లి రామిరెడ్డి, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు, చెరుకూర శేఖర్ శేఖర్ బాబు, బాబు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాసరావు, భూక్యా గిరిప్రసాద్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**- పెద్దమ్మతల్లిని దర్శించుకున్న సహాయ కమీషనర్**

దేవాదాయ ధర్మాదాయ ఖమ్మం జిల్లా సహాయ కమీషనర్, మేడారం కార్యనిర్వహణాధికారి ఎం. వీరస్వామి ఆదివారం పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేకపూజలు గావించినారు. పూజల అనంతరం వారికి దేవస్థాన అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందచేసినారు.



# కాంగ్రెస్‌ను గద్దె దింపుతాం...

**- నవంబర్ 2వ తేదీన హైదరాబాదులో మాలల రణభేరి**

**- మాలల రణభేరికి భారీగా తరలి రావాలి**

**- విలేకరుల సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య**




**పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

మాలలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని , ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలు ఎంతో నష్టపోయారని, మాలలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు మాలలంతా ఐక్యంగా పోరాటం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య పిలుపునిచ్చారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆఘమేఘాలపై వర్గీకరణ సంబంధించిన జీవోను అమలు చేసిందని, దీనివల్ల మాలలకు తీరని అన్యాయం జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి మాలలు ఎంతో కృషి చేశారని అలాంటి మాలలకు ఈ వర్గీకరణ వల్ల ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు సన్నగిల్లుతాయని 2011 జనాభాను లెక్కలు తీసుకొని వర్గీకరణ జరిగిందని దీనివల్ల రాష్ట్రంలో మాలలు అధికంగా ఉండి ఉండటం వల్ల ఐదు శాతం రిజర్వేషన్ వల్ల తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాల్వంచలోని కేటీపీఎస్ తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు అందిస్తున్న కేటీపీఎస్ లోని పాత యూనిట్ లను తొలగించడం వల్ల ఇక్కడ ఉన్న ఉద్యోగులంతా వేరే ప్రాంతానికి తరలిపోవడం వల్ల పాల్వంచ డెవలప్మెంట్ ఆగిపోయిందని దీన్ని దృష్టిలో పెట్టుకొని తొలగించిన కర్మాగారం స్థానంలో నూతనంగా ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు జాతీయ మాల ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బూర్గుల విజయ భాస్కర్ చాకలి ఐలమ్మ ముని మనవరాలు చిట్యాల శ్వేత శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118వ జయంతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 :**




భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక కంగాల బుచ్చయ్య భవన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వల్లమల చందర్ రావు మాట్లాడుతూ భగత్ సింగ్ స్వాతంత్రం కోసం పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతూ 23 ఏళ్ల చిన్న వయసులో ప్రాణాలు అర్పించిన అమరుడని అన్నారు. భగత్ సింగ్ నిత్య అధ్యయనశీలి, నిరంతరం పోరాట రూపకర్తగా ఎన్నో స్వాతంత్ర ఉద్యమాలు చేసి ఈ దేశానికి స్వతంత్రం తెచ్చినటువంటి వీరుల్లో ముఖ్యులని అన్నారు. నేటి యువత భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మద్యం, గంజాయి మదకద్రవ్యాలను విడనాడి ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు. విద్య ఉపాధికై పోరాటం చేస్తున్నటువంటి డివైఎఫ్ఐ తో కలిసి యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ మధు, పవన్ కుమార్, పృధ్విరాజ్ పాల్గొన్నారు.

# సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం సమావేశం

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్28 ప్రభాతవార్త:**

స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు టీఎస్ పవన్ కుమార్ ఆదివారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం కొత్తగూడెం కార్యాలయాన్ని సందర్శించారు. కోల్ ఇండియా, సింగరేణి కార్మికులకు లక్ష మూడు వేల రూపాయల పి ఎల్ ఆర్ బోనస్ సాధనలో కీలక పాత్ర పోషించినందుకు, ఆయనను సంఘం తరఫున ఘనంగా శాలువాతో, పూలమాలతో తితీరీలీ కార్యదర్శి మాధవ నాయక్ సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో, టీఎస్ పవన్ కుమార్ గారు పి ఎల్ ఆర్ బోనస్ సాధనకు సంబంధించిన వివరాలను సమగ్రంగా సభ్యులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.




# ఎంపిడివో కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు...

**- పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రాత్రి ఉద్యోగుల తో కలిసి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు అత్యంత ప్రీతికరంగా పూలను పేర్చి వాటి చుట్టూ నృత్యాలు చేస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. అమ్మలుగన్న అమ్మ పెద్దమ్మ ను భక్తితో కొలిస్తే అంతా శుభం జరుగుతుంది అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ విజయభాస్కర్ రెడ్డి,ఎపిఓ రంగా, ఇంటిలిజెన్స్ సీఐ హరి సింగ్, పంచాయతీ కార్యదర్శులు, మహిళా ఉద్యోగులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,నూకల రంగారావు, నాయకులు వై వెంకటేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్,బండి నాగరాజు,సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు..

**పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 28:**



పాల్వంచ మండలం పాల్వంచ అంబేద్కర్ సెంటర్ రిలయన్స్ స్మార్ట్ ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ పండుగ లో భాగంగా ఎనమిదోవ రోజును పురస్కరించుకొని బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టార్ సిబ్బంది తో పాటు కస్టమర్ లు కూడా పాల్గొనడం జరిగింది సుమారు 70 మంది తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . స్టోర్ మేనేజర్ పెద్దపెల్లి మహేష్ మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు మరియు సాంఘీక సేవా కార్యక్రమాలు(రక్తదానం, మొక్కలు నాటడం, స్వాచ్ అభియాన్)కూడా ఎప్పుడూ చేస్తూ ఉంటామని చెప్పడం జరిగింది. గత 5 సంవత్సరాల నుండి మమ్మల్ని ఎంతగానో ఆదరిస్తున్న అందరికీ మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు నిమగ్నమై ఉండుటంతో సోమవారం జరగవలసిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయబడినది. అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ వినతిపత్రాలు, దరఖాస్తులు మరియు ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కార్యాలయం ఇన్‌వర్డ్ విభాగంలో సమర్పించవలసిందిగా, వాటిని సంబంధిత విభాగాలకు పంపబడతాయని ఆయన సూచించారు.

# 33 కె.వి నూతన విద్యుత్ లైన్ ప్రారంభం

**- బోనకల్ మండల పరిధిలో అంతరాయాలు లేని నిరంతర విద్యుత్ సరఫరా**

**- జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాస చారి**

బోనకల్, ప్రభాతవార్త :



మధిర 132 కెవి సబ్ స్టేషన్ నుండి బోనకల్ సబ్ స్టేషన్ కు సరఫరా అవుతున్న 33 కెవి లైన్స్ కి ప్రత్యామ్నాయంగా ఇన్ అండ్ అవుట్ గోయింగ్ లైన్స్ పెద్దగోపతి 132 కెవి సబ్ స్టేషన్ నుండి 33 కెవి లైన్స పాలడుగు క్రాస్ రోడ్డు నుండి రావినూతల విద్యుత్ కేంద్రం వరకు సుమారు 6.5 కిలోమీటర్స్ దూరానికి నూతన విద్యుత్తు లైన్స్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా రావినూతల విద్యుత్ ఉపకేంద్రం లో నూతన బ్రేకర్స్ ను ఏర్పాటుచేసి, ఆ విద్యుత్తు లైన్స్ ను ఖమ్మం జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాస చారి ప్రారంభం చేశారు. దీనితో మధిర 132 కేవీ సబ్ స్టేషన్ నుండి రాయి నూతల విద్యుత్ కేంద్రమునకు సరఫరా అయ్యే విద్యుత్ లైన్స్ లో ఏమైనా అంతరాయాలు ఏర్పడినప్పుడు తక్షణం ప్రత్యామ్నాయంగా పెద్దగోపతి ఉప కేంద్రం నుండి రావినూతల విద్యుత్ ఉపకేంద్రం కు విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా రావినూతల విద్యుత్ ఉపకేంద్రం 33 కెవి లైన్స్ నుండి జానకిపురం, మోటమర్రి, సిరిపురం ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు కూడా ప్రత్యామ్నాయ నిరంతర విద్యుత్ సరఫరా అందించే విధంగా సుమారు 70 లక్షల రూపాయలు వ్యయంతో ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డి ఈ బండి శ్రీనివాసరావు, వైరా సబ్ డివిజన్ ఏడిఈ పి. కిరణ్ కుమార్, ఏ.ఈ టి.మనోహర్ బోనకల్ , ఏ.ఈ సాయి కుమార్ వైరా రూరల్, బోనకల్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహా చండి అలంకారంలో అమ్మవారు

సెప్టెంబర్ 28 ప్రభాతవార్త ఎర్రుపాలెం:



తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు నేడు 7వ రోజు ఉత్సవంలో భాగంగా ఉదయం 500 గంటల నుండి నిత్య పూజకార్యక్రమములు, అనంతరం ఉదయం 1000 గంటలకు సౌర సూక్త హోమములు నిర్వహించినారు. ఈరోజు అమ్మవారు మహా చండీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చినారు. ఈరోజు మహా అన్నదాన



కార్యక్రమం నిర్వహించగా సుమారు 600 మంది స్వామి వారి అన్న ప్రసాదములు సేకరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ, ఉప ప్రధాన అర్చకులు మురళీమోహన్ శర్మ ఆలయ అర్చకులు సిబ్బంది గ్రామస్తులు భక్తులు పాల్గొనడం జరిగినది.

# శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం

**- సుమారు వందమంది దాతలు రక్తదానం**

**- విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం**

బోనకల్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చోపకట్లపాలెం గ్రామంలో శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో తల సేమియా బాధితుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని యూత్ సభ్యులు నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని బోనకల్ ఎస్సై పోదుల వెంకన్న ఆదివారం ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో సుమారు వందమంది దాతలు రక్తదానం చేశారు. సంకల్ప సిస్టర్ హాస్పిటల్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బోయినపల్లి ముఖేష్, తుపాకుల నరేష్, బోయినపల్లి పవన్, కర్లపాటి బాలు, దొడ్డు విజయ్, బాలు జస్వంత్, తెల్లబోయిన గోపి, కొర్లపాటి పవన్, తన్నీరు రోహిత్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో ఫ్యామిలీ డే...

**- బతుకమ్మ సంబురాలు**

రుద్రంపూర్, సెప్టెంబర్28 ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లోని ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు ఫ్యామిలి డే , బతుకమ్మ ఆటపాట సంబురాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా పరిసర ప్రాంతాలలో ఉంటున్న ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఈ బతుకమ్మ ఆట పాటలలో పాల్గొనారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ ఆటపాట వేడుకలకు అత్యధిక సంఖ్యలో హాజరైన సింగరేణి కార్మికులకు అధికారులకు మరియు సింగరేణి కార్మిక సంఘ నాయకులకు మహిళలకు ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ సిఎండి ఆదేశాల మేరకు ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ ఆటపాట వేడుకలు నిర్వహించడం జరిగిందని ఈ వేడుకలలో ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో హాజరై ఆహ్లాదంగా గడపాలని ఉద్దేశంతో ఈ వేడుకలను ఏర్పాటు చేశారని అన్నారు బతుకమ్మ ఆట పాట కార్యక్రమం సందర్భంగా బతుకమ్మ ఆట పాటలతో వచ్చిన వారు సందడి చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో బతుకమ్మలను తీసుకొచ్చిన వారికి పోటీలను నిర్వహించి వారికి బహుమతులను ఇవ్వడం జరిగింది అలాగే కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలోని మహిళా ఉద్యోగులకు , సింగరేణి సేవ సమితి సభ్యులకు, లేడీస్ క్లబ్ సభ్యులకు మరియు చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు తో పాటు కొత్తగూడెం ఏరియా సేవాధ్యక్షురాలు జి.మధురవాణి , ఎఐటియూసి బ్రాండ్ సెక్రెటరీ వి.మల్లికార్జునరావు,



ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.వి నరసింహారావు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డిజిఎం(పర్సనల్) జీ.వి.మోహన్ రావు, లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళి, సేవా సెక్రెటరీ వై.అనిత, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఇతర ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పరిసర గ్రామ ప్రజలు,పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, కాంటాక్ట్ కార్మికులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం

దమ్మపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

త్వరలో జరగనున్న 2వ సాధారణ ఎన్నికలు ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికలకు సంబంధించి నేడు అనగా సోమవారం ప్రీసైడిరగ్ అధికారులు, సహాయ ప్రీసైడిరగ్ అధికారులుగా నియమించబడిన అన్ని శాఖల ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ ఓ ప్రకటనలో తెలిపారు. దమ్మపేట సమీప మల్లారం కాలనీలో గల రైతు వేదికలో ఉదయం 10గంటలకు జరుగు ఈ శిక్షణా కార్యక్రమానికి సకాలంలో ప్రీసైడిరగ్, సహాయ ప్రీసైడిరగ్ అధికారులు హాజరు కావాలని ఎంపిడిఓ సూచించారు.




# అజ్ఞానాన్ని తొలగించుకోవడం, అన్యాయంపై పోరాడటమే దైవత్వం

**- మీలోని దేవుడ్ని మేల్కొలపండి**

**- సాటి మనిషికోసం పాటుపడేవాడే దేవుడు**

**- మతోన్మాదం మానవత్వాన్ని మింగేస్తుంది**

**- మనుషుల్ని ద్వేషించే వాళ్ళు దెయ్యాలు**

**- బోనకల్ స్టడీ సర్కిల్‌లో పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**

బోనకల్, ప్రభాతవార్త :



అజ్ఞానాన్ని పారద్రోలి అన్యాయంపై పోరాడటమే దైవత్వం అని ప్రతి మనిషి మనసులో దేవుడున్నాడని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో ఎవరు దేవుడు అనే అంశంపై మాట్లాడారు. సహాయం చేసిన మనుషులు గురించి చెబుతూ సమయానికి దేవుడిలా వచ్చాడనడం వింటుంటాం అన్నారు. ఆపదలో ఉన్నవారికి సహాయపడే గుణం కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ దేవుడే అన్నారు. ఏ మనిషి అయినా ఎప్పటికైనా ఇతరుల సహాయం లేకుండా జీవించలేరనీ కనుక శ్రమతో వస్తు సంపదను సృష్టించడం, ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయడం వల్ల ప్రతి మనిషి దేవుడిగా ఎదగొచ్చన్నారు. ఎదుటి మనిషిని ద్వేషించడం, దోచుకోవడం మనిషిలోని దెయ్యం చేసే పని అన్నారు. మనిషిలోని రాక్షసత్వాన్ని, మృగత్వాన్ని, అజ్ఞానాన్ని పారద్రోలాలంటే విజ్ఞానం పెంచడం ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు. ఎవరు దేవుడు అని వెతికి మనిషి లోనే దివ్యత్వం ఉందని తేల్చి చెప్పిన స్వామి వివేకానంద మాటలను గుర్తించాలని కోరారు. విగ్రహాలలో దేవుడు లేడన్నారు. విశ్వానికి సృష్టికర్త లేడని ఉంటే ఒక్కరే ఉండాలి కదా? ఇన్ని మతాలు, ఎందరో దేవుళ్ళు ఎలా ఉంటారో తేల్చాలి అన్నారు. దీనిని బట్టే మనుషులే దేవుళ్ళను, మతాలను సృష్టించారని అర్ధం అవుతుందని తెలిపారు. అజ్ఞానం నుండి ఆవిర్భవించిన అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు వివిధ రకాలుగా మతం ప్రయత్నం చేసిందన్నారు. ఈ సందర్భంగా పూజారి వర్గం చెప్పిన, చెబుతున్న అసత్యాలు, దోపిడికి సాధనంగా పనికి వచ్చే అంశాలను మనసులో నుంచి తొలగించాలన్నారు. మతాచారాలలో పనికి వచ్చే అంశాలను కొనసాగించడం లేదా ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మించాలన్నారు. పూజారులకు రోగం వస్తే ఆసుపత్రులకే వెళ్తారని డాక్టర్లే వైద్యులవుతారని అన్నారు. మానవత్వంను మించిన మతం లేదని మతోన్మాదం మానవత్వాన్ని చంపేస్తుందన్నారు. మనిషిని మనిషి సంపూర్ణంగా విశ్వసించే పరిస్థితులు వచ్చినప్పుడు మతం అది సృష్టించిన దేవుళ్ళు అంతర్ధానం అయి మనిషే దేవునిగా అంటే ఉన్నతుడిగా ఎదుగుతాడన్నారు. అలాంటి పరిస్థితులకోసం మనసున్న మనుషులంతా సమైక్యంగా పోరాడాలని కోరారు. సిపిఎం మధిర డివిజన్ నాయకులు బంధం శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ స్టడీ సర్కిల్ లో సిపిఎం జిల్లా నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత, డాక్టర్ కృష్ణవేణి, పి.వి.అప్పారావు, అప్పాచారి, మురళీ, బోయినపల్లి పున్నయ్య, చలమల హరికిషన్ రావు, అజెయ్ కుమార్, కుక్కల కోటేశ్వరరావు, గుగులోతు నరేష్, బోయినపల్లి కొండ, చేపూరి వెంకటేశ్వర్లు, గండు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరుపై "పల్లెల్లో రాజకీయవేడి"

## - కూడళ్ళలో ఎక్కడ చూసినా ఎన్నికల చర్చ

## - బరిలో నిలిచేందుకు యువకులు సైతం ఆలోచనలు

## - బలమైన అభ్యర్థుల ఎంపికపై పార్టీల తర్జనభర్జనలు




**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28:**

దాదాపు రెండేళ్ల పాటు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగలేదు. ప్రత్యేక అధికారుల పాలనలోనే ఇంతకాలం గ్రామపంచాయతీల్లో పాలన కొనసాగుతూ వస్తోంది. ప్రాదేశిక, గ్రామపంచాయతీలకు ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవటంతో గ్రామాల్లో అభివృద్ధి కూడా కుంటుపడింది. ఈ తరుణంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఎన్నికలు జరిపేందుకు సర్వం సిద్ధం అయినట్లు సంకేతాలు పంపింది. ఇంతలోనే రిజర్వేషన్ల ప్రక్రియపై న్యాయస్థానంలో కొంత ఆటంకం ఏర్పడిందనే వాదనలు వినిపిస్తున్నాయి. అయినా ప్రస్తుతం పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ రసవత్తరంగా మారింది. గ్రామాల్లోని కూడళ్ళలో ఎక్కడ నలుగురు కూర్చుని ఉన్నా ఎన్నికలపైనే చర్చ కొనసాగుతుంది. ప్రాదేశిక నియోజకవర్గం, గ్రామపంచాయతీల ఎన్నికలకు రేపోమాపో నోటిఫికేషన్ జారీ అవుతుందనే చర్చ కూడా ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తుంది. గ్రామపంచాయతీలు, ఎంపీటీసీలు, జడ్పీటిసి రిజర్వేషన్లు సైతం ఇప్పటికే ఖరారు అయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో జడ్పీటిసి, ఎంపీపీ, సర్పంచుల పదవులపై ఉత్సాహవంతులు కన్నేశారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో విద్యావంతులైన యువకుల సైతం బరిలో నిలిచేందుకు చర్చలు ముమ్మరం చేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసేందుకు సైతం పథకాలు రూపొందించుకుంటున్నారు. ఇదిలా ఉండగా అధికార, ప్రతిపక్ష పార్టీలు సైతం ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టాయి. ఆయా గ్రామాల్లో ప్రజల్లో మంచి పేరుతో పాటు ఎన్నికలకు అయ్యే ఖర్చును సైతం భరించే ఆర్థిక స్తోమత ఉన్న వ్యక్తుల కోసం పరిశీలనలు చేస్తున్నారు. ఇప్పటివరకు స్తబ్దతగా ఉండి రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న విద్యావంతులైన యువతపై కూడా రాజకీయ పార్టీలు ఓ కన్నేశాయి. గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపికను చేపట్టాలని ప్రధాన రాజకీయ పార్టీలు చాప కింద నీరులా కసరత్తులు చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ పక్షాన స్థానిక ఎన్నికల బరిలో నిలిచేందుకు పలు గ్రామాల్లో ఆశావహులు పోటీ పడుతున్నారు. ఈసారి స్వతంత్ర అభ్యర్థుల బెడద కూడా ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది. మండలంలో మొత్తం 10 ఎంపీటీసీ స్థానాలు, 24 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఏజెన్సీ ఏరియా కావడంతో 24 గ్రామపంచాయతీల సర్పంచ్ స్థానాలకు ఎస్టీ అభ్యర్థులే పోటీ చేయనున్నారు. ఎంపీటీసీ స్థానాల్లో ఐదు ఎస్టీలకు,, 5 ఓపెన్ క్యాటగిరీ కింద స్థానాలు రిజర్వ్ అయ్యాయి. గ్రామ పంచాయతీల సర్పంచ్ పదవులతోపాటు జడ్పీటిసి, ఎంపీపీ పదవుల కోసం ఎక్కువమంది ఆశతో ఉన్నట్లు తెలుస్తోంది. జడ్పీటిసి స్థానం బీసీ జనరల్, ఎంపీపీ స్థానం ఎస్టి జనరల్ రిజర్వ్ కావడంతో బలమైన అభ్యర్థి ఎంపిక కోసం పార్టీలు తర్జనబర్జనలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే గ్రామాల్లో ప్రధాన రాజకీయ పార్టీలు తమ బలాబలాలను బేరీజు వేసుకుంటున్నాయి. ఇందుకు తగినట్లుగా అభ్యర్థుల ఎంపిక కోసం రాజకీయ వేగాన్ని పెంచుతున్నాయి.

# తండ్రి ఆటోవాలా... కొడుకు ఎంపీడీవో...

## - సివిల్స్ సాధించడమే నా లక్ష్యం

## - కంచెపోగు వంశీ కృష్ణ



**కల్లూరు సెప్టెంబర్ 28 , ప్రభాతవార్త:**

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాడు. విద్యకు పేదరికం అడ్డు కాదని కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిరూపించి తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపీడీవో పోస్ట్ సాధించారు. మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన కాంచేపోగు వంశీ కృష్ణ. తండ్రి రాములు ఆటో డ్రైవర్ గా, తల్లి సుశీల వ్యవసాయ కూలిగా పనిచేస్తూ తమ కొడుకుని ఉన్నత స్థానంలో చూడాలని లక్ష్యంతో కష్టాలను లెక్కచేయకుండా ఉన్నత చదువులు చదివించారు. తన తండ్రి ఆశను నిజం చేస్తూ గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీవో పోస్ట్ సాధించి తన తండ్రికి కానుక ఇచ్చాడు .బాల్యం నుండి చదువు మొత్తం ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ నలుగురికి ఆదర్శంగా నిలిచారు.

## - విద్యాభ్యాసం...

విద్య ఒకటి నుండి ఐదు వరకు ఎంపీపీ చెన్నూరు లో 5వ తరగతి వరకు,6నుండి10వరకు ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాల్వంచ, ఇంటర్మీడియట్ కృష్ణవేణి కాలేజ్, జిబిఐఈటి (మొయినాబాద్) కాలేజీలో బిటెక్ ,ఇగ్నూ(ఐజీఎన్ఓయూ)లో రాజకీయ శాస్త్రం లో ఎంఎ, ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్ డి కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్ సి స్టడీ సర్కిల్లో సివిల్ సర్వీస్ కు కోచింగ్ తీసుకున్నారు. 2024 యూపీఎస్సీ మెయిన్స్ రాశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 4 ,గ్రూప్ 3 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ సర్వీసులో 930 ర్యాంకు సాధించి ఎంపీడీవో గా సెలెక్ట్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ నా చదువుకు, పోటీ పరీక్షల్లో నా తల్లిదండ్రులతో పాటు నా బ్రదర్ నాగరాజు ప్రోత్సాహం సహాయం దోహద పడిందని అన్నారు.

# నియోజకవర్గంలో నలుగురు మహిళా జడ్పీటిసిలు ముగ్గురు మహిళ ఎంపీపీలు..?

## - రిజర్వేషన్ల తీరు తెన్నులు..

**సత్తుపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని ఇటీవల హైకోర్టు ప్రభుత్వాన్ని కోరడంతో అధికారులు ఎన్నికల పట్ల చక చకా ఏర్పాట్లు చేస్తున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ కేటగిరి అభ్యర్థులకు ఎక్కువ స్థానాలు కేటాయించగా, ఈసారిజరగనున్నఎన్నికల్లో జనరల్ కేటగిరి అభ్యర్థులకు తక్కువ స్థానాలు కేటాయిస్తున్నట్లు రాజకీయ పార్టీల వర్గాల ద్వారా ప్రచారం జరుగుతుంది.. సత్తుపల్లి నియోజకవర్గంలో ఐదు జడ్పీటిసిల గాను నలుగురు మహిళలకు జడ్పీటిసిలు, ఒక మండలం జనరల్ కు ఒకేటాయించినట్లు ప్రచారం జరుగుతుంది. సత్తుపల్లి జెడ్పీటిసి గిరిజన మహిళలకు, పెనుబెల్లి బీసీ మహిళకు, కల్లూరు ఎస్సీ మహిళా, తల్లాడ ఎస్సీ మహిళ, ఏం సూర్, బిసి జనరల్ కు కేటాయించినట్లు తెలిసింది. గతంలో జరిగిన ఎన్నికల్లో నాలుగు జెడ్పీటిసిలు జనరల్ కేటాయించగా, ఒక్క ఏం సూర్ ఎస్సీ మహిళకు రిజర్వ్ చేశారు. ఎంపీపీల విషయంలో ముగ్గురు మహిళలకు స్థానాలు దక్కనున్నాయి. మిగతా రెండు ఎస్టీ జనరల్ కు దక్కనున్నాయి. సత్తుపల్లి, పెనువెల్లి , ఎంపీపీ స్థానాలు ఎస్టీ జనరల్ , యంసూరు, కల్లూరు, బీసీ మహిళ గా, తల్లాడ ఎస్సీ మహిళగా రిజర్వ్ అయినట్టు తెలిసింది. ఈ ఎంపీపీలు గతంలో పెనుబల్లి తల్లాడ సత్తుపల్లి జనరల్ కాగా కల్లూరు, ఎంసురు ఎస్సీలకు కేటాయించారు. గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు..? సత్తుపల్లి మండలంలో, 13 ఎంపీటీసీలు, 21 గ్రామపంచాయతీలు ఉండగా త్వరలో ఎన్నికల్లో జరుగుతున్నందున వీటికి రిజర్వేషన్లు కేటాయించినట్లు తెలిసింది. రేజర్ల,కిష్టారం, గ్రామపంచాయతీలను జనరల్ మహిళ లకు, కిష్టాపురం,చెరుకుపల్లి జనరల్ కు, రేగళ్లపాడు, రుద్రాక్ష పెల్లి, సిద్ధారం, పాకలగూడెం,ఎస్టీ జనరల్ కు, యాతాల కుంట గౌరిగూడెంగ్రామపంచాయతీలు ఎస్టీ మహిళకు, కొత్తూరు, సదాశివునిపాలెం,నారాయణపురం, గ్రామపంచాయతీలు ఎస్సీ మహిళలకు, గంగారం, రామ గోవిందాపురం, బుగ్గపాడు, గ్రామపంచాయతీలను బీసీమహిళలకు,కాకర్లపల్లి, తుంబూరు ,బేతుపల్లి, రామానగరం, గ్రామపంచాయతీలు బిసి జనరల్ కు కేటాయించినట్లు తెలిసింది. తాళ్లమడ ఎస్సీ జనరల్ కు కేటాయించినట్లు తెలిసింది. మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా వీటికి కూడా రిజర్వేషన్లు కేటాయించినట్లు తెలిసింది. రామ గోవిందాపురం ఎంపీటీసీ ఎస్టీ మహిళ, కిష్టారం,సిద్ధారం, ఎస్టీ జనరల్, తుంబూరు, బేతుపల్లి, ఎస్సీ జనరల్, గంగారం ఎస్సీ మహిళ, కాకర్ల పల్లి, బుగ్గపాడు, బిసి జనరల్, రామనగరం, రేజర్ల బీసీ మహిళ, కిష్టాపురం ఎస్టీ జనరల్, చెరుకుపల్లి, రుద్రాక్ష పల్లి,జనరల్కుకేటాయించినట్లు తెలిసింది. ఇవే రిజర్వేషన్లు ప్రకటిస్తే జనరల్ అభ్యర్థులు ఎప్పటినుంచో స్థానిక సంస్థల్లో పోటీ చేయాలనిఆశతో ఎదురుచూస్తున్న వారికి నిరాశే మిగిలేటట్లు అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.




# విజయలక్ష్మి అలంకారంలో అభయమిచ్చిన శ్రీలక్ష్మీతాయారమ్మ వారు

## -నేడు ఐశ్వర్యలక్ష్మీ అలంకారంలోఅమ్మవారి దర్శనం


**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి శ్రీదేవీశరన్నవరాత్రోత్సవ దేవస్థానంలో ప్రయుక్త విజయదశమి వేడుకలు కన్నులవిందుగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం శ్రీలక్ష్మీతాయారమ్మ ఆవరణంలోని అష్టలక్ష్మీ అలంకారాలలో దర్శనమిస్తుండగా ఆదివారం విజయలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను కరుణించారు. అర్చకస్వాములు ముందుగా ఉదయం అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారిని విజయలక్ష్మి అలంకారం గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం కుంకుమార్చన, విశేషదర్బారు సేవ, నివేదన, మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం శ్రీరామాయణంలో పలు కాండలను పారాయణం చేశారు. అర్చకస్వాములు ఈ సందర్భంగా విజయలక్ష్మి అలంకార విశిష్టతను వివరించారు. అనంతరం అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అదేవిధంగా నేడు శ్రీలక్ష్మితాయారమ్మవారు ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా అర్చకుడు అమరవాది శ్రీకాంత్ ఆచార్యులు.. శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# కుల చైతన్యం కాదు, కుల నిర్మూలనా చైతన్యం కోసం పోరాడుదాం

**- పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్**

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

“సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తిగా సాగుదాం. కుల చైతన్యం కాదు, కుల నిర్మూలనా చైతన్యం కోసం పోరాడుదాం. మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే“ అని మహాత్మా జ్యోతిరావు ఫూలే చెప్పిన ఆలోచనలతో, ఈ దేశ సమాజాన్ని మార్చే ఉద్యమాలని పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ అన్నారు. ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్య సోదక్ సమాజ సదస్సు ను స్థానిక రామ నరసయ్య విజ్ఞానకేంద్రంలో పి డి ఎస్ యూ ఖమ్మంజిల్లాఅధ్యక్షులు తిప్పరపులక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించడంజరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ... 1873 జూన్‌లో ఫూలే రచించిన గులాంగిరి గ్రంథం, బ్రాహ్మణీయ ఆధిపత్యం మరియు వర్ణవ్యవస్థ ఆధారిత దోపిడీపై తీవ్ర విమర్శ చేస్తూ, శూద్రులు - అతి శూద్రుల బానిసత్వాన్ని బహిర్గతం చేసిందాన్నారు ఈ చైతన్యంతోనే ఆయన సత్యశోధక్ సమాజ్ను స్థాపించారు. ఇది బ్రాహ్మణ పూజారుల



ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ, కులాంతర వివాహాలు, సత్యశోధక్ వివాహాలు, శ్రామిక -రైతు -కార్మిక వర్గాల ఐక్యత, మహిళా విముక్తి, విద్యా విస్తరణ కోసం పోరాడిందాన్నారు. కుల చైతన్యం కాకుండా, కుల నిర్మూలనా చైతన్యం కోసం కృషి చేయాలి. మతం పేరుతో ప్రజలను విభజించే బీజేపీ-ఆర్ఎస్ఎస్ భావజాలంపై ప్రతిపక్ష పోరాటం అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ ఖమ్మం మహిళా నాయకురాలు కీర్తి జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సహాయ కార్యదర్శి. యశ్వంత్, జిల్లా నాయకులు పృథ్వీ, సందీప్, సురేష్,కార్తీక్, అన్వేష్, ప్రాణవ్, హరి చంద్ర, శ్రీకాంత్, నవీన్, నిఖిల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటేనే తుమ్మల

**- రూ.50 కోట్లతో బీటీ రోడ్లు, పార్మేషన్ రోడ్లు మంజూరు**

రఘునాధపాలెం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

అభివృద్ధి అంటేనే తుమ్మల , తుమ్మల అంటే అభివృద్ధి అని మార్కెట్ చైర్మన్ ఎర్రగడ్ల హనుమంతరావు పేర్కొన్నారు. ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చొరవతో.. బీటీ రోడ్లు మరియు ఫార్మేషన్ రోడ్లు 50 కోట్ల రూపాయలతోమంజూరు చేసిన సందర్భంగా మంత్రి కార్యాలయంలో నిర్వహించిన రఘునాధపాలెం మండలం సమన్వయ కమిటీ. అధ్యక్షులు దీప్లా నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రఘునాధపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ మండల ముఖ్య నాయకుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ ..రఘునాధపాలెం మండలం అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో ఇచ్చిన మాట ప్రకారం మండల అభివృద్ధి కొరకు .. అడిగిన వెంటనే సిసి రోడ్లు, ఫార్మేషన్ రోడ్లు, రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్ పైప్లైన్ ద్వారా చెరువులకు నీళ్లు నింపే కార్యక్రమం ద్వారా దాదాపు 300 కోట్ల రూపాయలు



రఘునాధపాలెం మండలానికి కేటాయించినందుకు గాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇంకా మరింత అభివృద్ధికి తోడ్పడే విధంగా మండల సమన్వయ కమిటీ, సీనియర్ నాయకులు పనిచేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు దేవ్ సింగ్, రామ్మూర్తి నాయక్ , బండి నాగేశ్వరావు, బండి వెంకన్న, నగేష్, లక్ష్మణ్, సుధాకర్, సిద్దయ్య, రాము నాయక్, జంపా నాయక్, జోన బోయిన పాపయ్య, సుధీర్ , ప్రేమ్ కుమార్, లింగాల మహేష్, మండల కమిటీ సీనియర్ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రేగుల చలక గ్రామంలో మహా అన్నదానం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ ఉస్మాన్ షరీఫ్**

రఘునాధపాలెం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

రఘునాధపాలెం మండల పరిధిలోని రేగుల చలక గ్రామంలో మహానదన కార్యక్రమం ఆదివారం రఘునాధపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవి నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటుచేసిన మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ .. కులమతాలకతీతంగా , దేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం ఆనందకరమన్నారు . యువత పూజ కార్యక్రమంలో పాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ



సభ్యులు తో పాటు కోయ చలక రేగుల చలక గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# అంతరాయాలు లేని నిరంతర విద్యుత్

**- ఇనుగుర్తి శ్రీనివాస చారి**

ప్రభాతవార్త / ఖమ్మం సెప్టెంబర్ 28:

ప్రస్తుతం మధిర 132 కెవి సబ్ స్టేషన్ నుండి బోనకల్ సబ్ స్టేషన్‌కు సరఫరా అవుతున్న 33 కెవి లైన్స్‌కు ప్రత్యామ్నాయంగా ఇన్ అండ్ అవుట్ గోయింగ్ లైన్స్ పెద్దగోపతి 132 కెవి సబ్ స్టేషన్ నుండి 33 కెవి లైన్స పాలడుగు క్రాస్ రోడ్డు నుండి బోనకల్ సబ్ స్టేషన్ వరకు సుమారు 6.5 కిలోమీటర్స్ దూరానికి నూతన విద్యుత్తు లైన్స్ ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్ ఎస్ఈ (ఆపరేషన్) ఇనుగుర్తి శ్రీనివాసాచారి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోనకల్ సబ్ స్టేషన్ లో నూతన బ్రేకర్‌ను ఏర్పాటుచేసి, ఆ విద్యుత్తు లైన్స్‌ను చార్జింగ్ చేసినట్లు తెలిపారు. దీనితో మధిర 132 కేవీ సబ్ స్టేషన్ నుండి బోనకల్ సబ్ స్టేషన్ కు సరఫరా అయ్యే విద్యుత్ లైన్స్‌లో ఏమైనా అంతరాయాలు ఏర్పడినప్పుడు తక్షణం ప్రత్యామ్నాయంగా పెద్దగోపతి సబ్ స్టేషన్ నుండి బోనకల్ సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా బోనకల్ సబ్ స్టేషన్ 33 కెవి లైన్స్ నుండి జానకిపురం, మోటమర్రి, సిరిపురం సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు కూడా ప్రత్యామ్నాయ నిరంతర విద్యుత్ సరఫరా అందించే విధంగా సుమారు 70 లక్షల రూపాయలు వ్యయంతో ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, వైరా సబ్ డివిజన్ ఏడిఈ కిరణ్ కుమార్, ఏఈ బోనకల్, ఏఈ వైరా రూరల్, బోనకల్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.









# సర్వజ్ఞలో కన్నుల పండువగా బతుకమ్మ సంబురాలు

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :



ఖమ్మం బైపాస్ రోడ్డు లోని సర్వజ్ఞ జూనియర్ కళాశాలలో దసరా పండుగను పురస్కరించుకుని ఆదివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో విద్యార్థులు, అధ్యాపక బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ఎంతో శ్రద్ధతో వివిధ రకాల పూలతో బతుకమ్మలను అద్భుతంగా పేర్చి, వేడుకలకు నిలిచారు. పండుగ వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, దసరా పండుగ యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యతను బతుకమ్మ పండుగ చారిత్రక, ఆధ్యాత్మిక విలువలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నీలిమ, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మహ అన్నదానం వేడుకలకు హాజరైన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని శ్రీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 28వ డివిజన్ ప్రకాష్ నగర్ శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ మూడవ వార్షికోత్సవం సందర్భంగా బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ పునుకోలు నీరజ, డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న దంపతులు హాజరయ్యి మహన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. మహ అన్నదానం కార్యక్రమం కు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ చేరుకుపల్లి బాలు, పెద్దులు, ధర్మేంధర్, ప్రవళిక, పత్తికొండ శ్రీనివాసులు, ఆంకాల వీరభద్రం, గుడిపాటి ముత్యాలు, కొప్పెర నరసింహ రావు, ప్రమీల, ఆలేఖ్య, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భగత్‌సింగ్ జయంతి



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 ః

మణుగూరు మండల, పట్టణ సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళాసమాఖ్య కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్‌లు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదెర్ల రాములు, కనితి సత్యనారాయణ, సుధాకర్, పాపయ్య, ప్రసాద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులపై దృష్టి పెట్టాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**




మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వివిధ కేటగిరీల ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై ఏరియా అధికారులు దృష్టి పెట్టాలని ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన ఆదివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఏరియా నందు గనులు, డిపార్టుమెంట్లలో 134 ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ కేటగిరీ పోస్టులు గుర్తించడం జరిగిందని, అర్హులైన, ఆసక్తిగలవారిని గుర్తించి ఆ కేటగిరీ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్ అమలు, పదోన్నతులు, వారి సంక్షేమం అమలులో ఏరియా జనరల్‌మేనేజర్ దుర్గం రామచందర్ దృష్టిసారించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, ఇజ్రాయిల్, మస్తాన్, రామాచారి, మురళీకృష్ణ, ముఖేష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజ్‌కుమార్, రమేష్‌బాబు, ఇమ్రాన్, నరేష్‌కుమార్, ప్రసాద్, వినయ్‌కుమార్, శ్రీనివాస్, సమర్పన్, సురేష్, కళ్యాణ్, వెంకటేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలి

**- మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య**

**- మణుగూరులో మాలమహానాడు కార్యాలయం ప్రారంభం**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 ః





మాలలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని, నవంబర్ 2న హైదరాబాద్‌లో జరగనున్న మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన మండల మాలమహానాడు కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేస్తే మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మాలలు సింహగర్జనను విజయవంతం చేసిన స్ఫూర్తితోనే మాలరణభేరి సభను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని, ప్రతిగ్రామంలో మాలలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించినట్లు తెలిపారు. మణుగూరు వంటి మారుమూల ప్రాంతంలో మాలమహానాడు ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇదేవిధంగా ఐక్యతతో హక్కులు సాధించుకునేందుకు ముందుకు సాగాలన్నారు. తొలుత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మాలలరణభేరి మహాసభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణుగూరుకు విచ్చేసిన మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్రప్రధాన కార్యదర్శి మందా రంజిత్‌కుమార్, జిల్లా అధ్యక్షులు నవతన్‌లకు మండల మాలమహానాడు కమిటీ ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు ప్రధాన కార్యదర్శి డాక్టర్ పప్పుల జాన్, మాల విద్యుత్ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు బూర్గుల విజయ్‌భాస్కర్, మహిళా కమీషన్ మెంబర్ చిట్యాల శ్వేత ఐలమ్మ, రాష్ట్ర అధికారప్రతినిధి మద్దెల శివకుమార్, మండల అధ్యక్షులు వేర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు దాసరి వెంకట్, వేర్పుల సురేష్, గౌరవ అధ్యక్షులు మద్దెల భద్రయ్య, బూర్గుల సంజీవరావు, సబ్బతి యేసురత్నం, వేమూరి రవి, ఉల్లోజు బాబూరావు, ముల్క నరేష్, పప్పుల ప్రసాద్, కోటా ప్రసాద్, రామకృష్ణ, కృష్ణారావు, పలు పార్టీల, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మయుద్ధం సభకు తరలిన ఆదివాసి సమాజం

**- ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని డిమాండ్**



పినపాక ప్రభాతవార్త:

ఎన్నో ఏండ్లుగా లంబాడిలా వలన నష్టపోతూ, గోసపడుతున్న ఆదివాసీలకు ప్రభుత్వాలు న్యాయం చేయాలని,తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కారించాలని,లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం భద్రాచలంలో నిర్వహించిన ఆదివాసీల ధర్మయుద్ధం సభ కు మండలం నుంచి అధిక సంఖ్యలో ఆదివాసి ప్రజలు బస్సులలో వాహనాలలో తరలి వెళ్లారు.ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.నిజమైన ఆదివాసీల హక్కులను కాపాడాలని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే క్రమంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆదివాసి జేఏసీ నాయకులు హెచ్చరించారు. తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమకు న్యాయం జరగలేదని, ప్రభుత్వాలు తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కారించే వరకు తమ పోరాటం ఆగదని వారు తెలిపారు.ధర్మయుద్ధం సభకు ఆదివాసీ మహిళలు, యువకులు,ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో మండలం నుంచి తరలి వెళ్లారు.

## 56వ డివిజన్‌లో చూడ ముచ్చటగా వెన్న ముద్దుల బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** ఖమ్మం నగరం 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో 8వ రోజు వెన్న ముద్దుల బతుకమ్మ వేడుకలను చూడ ముచ్చటగా జరుపుకున్నారు . మహిళలు , చిన్నారులు భక్తిశ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో ఉత్సాహంగా నిర్వహించారు . ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళకు నిర్వాహకులు పసుపు కుంకుమలు అందజేశారు . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి.

## రాబిస్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**- వైద్యులు దుర్గ భవాని, మధు**

పినపాక ప్రభాతవార్త, సెప్టెంబర్ 28:



రాబిస్ వ్యాధికి మందు లేదని,మరణం తథ్యం అని ప్రజలు వ్యాధిపై అవగాహన కలిగి ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల కేంద్రం పినపాక లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు దుర్గాభవాని, మధు తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ప్రపంచ రాబిస్ నివారణ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఇంటింటికి తిరుగుతూ రాబిస్ లక్షణాలు,నివారణ చర్యలు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పిలు సుష్మా, రామరాజు, పవన్, ఆరోగ్య సిబ్బంది,ఆశాలు ఈశ్వరమ్మ, దివ్య వాణీ, టిఏజిఎస్ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి, గ్రామస్తులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో కుక్కలకు ఉచిత వ్యాక్సిన్ క్యాంప్

**- కుక్కలకు రేబీస్ వ్యాధి వైరస్ సోకకుండా వ్యాక్సిన్ వేయించాలి**

**- జిల్లా పశువైద్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 ః

కుక్కలకు రేబీస్ వ్యాధి సోకుండా వ్యాక్సిన్ వేయించాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పశువైద్యశాల నందు నిర్వహించిన జంతువుల ఉచిత వ్యాక్సిన్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రేబీస్ వ్యాధి అత్యంత భయంకరమైన ప్రాణాంతకమైన వ్యాధి అని ప్రజలు తమ పెంపుడు కుక్కలకు రేబీస్ వైరస్ సోకకుండా ముందస్తుగా వ్యాక్సిన్ వేయించుకోవాలని, ఈ వ్యాక్సిన్ పూర్తిగా రాష్ట్రప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రజలు ఈ వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండి ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ క్యాంప్‌లో 82పెంపుడు కుక్కలకు, 3పిల్లులకు ఉచితంగా వ్యాధినిరోధక టీకాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సత్యప్రసాద్, డాక్టర్ బాలకృష్ణ చౌహాన్, డాక్టర్ సరస్వతి, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ ప్రతాప్, వెటర్నరీ అసిస్టెంట్ సత్యనారాయణ, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## టేకులపల్లిలో భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు

టేకులపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

భగత్ సింగ్ 118 వ జయంతిని సిపిఐ జిల్లా నాయకులు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు గూగుల్ రామచందర్ పాల్గొని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం భారత దేశ యువత స్ఫూర్తి దాయకమని. అటువంటి మహానీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలియజేసే బాధ్యత పాలకులదేనని అన్నారు. భగత్ సింగ్ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని తక్షణమే భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి



యువతకు ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. దేశ స్వతంత్ర పోరాటంలో భగత్ సింగ్ చూపిన కార్యచరణ మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయనితో అన్నారు. యువజనులతో మమేకమై ఉత్తేజ భరితమైన ఉద్యమాలు సాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్సూర్, జబ్బర్, వర్షిత్, కార్తీక్, మోహన్, చిన్న, కమల్, రవీందర్, యువరాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు..

**- మహిళలతో ఆడిన ఎమ్మెల్యే కోరం**

ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



పట్టణంలోని క్యాంప్ కార్యాలయం ముందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.



పూలను పేర్చి వాటి చుట్టూ ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి మహిళలు ఆడుతూ, పాడుతూ ఉత్సాహంగా గడిపారు. చిన్నారులు ఆడిన కోలాట నృత్యం పలువురుని ఆకట్టుకుంది. నియోజకవర్గ ప్రజలందరూ ఈ పండగ పూట సుఖశాంతులతో గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఏదల్లపల్లి అనసూర్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ సర్పంచులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురాలు ఫ్యామిలీ డే వేడుకలను విజయవంతం చేయాలి: జిఎం

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మతో పాటు ఫ్యామిలీ డే వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇల్లందు ఏరియా జి.యం శ్రీ వి.కృష్ణయ్య గారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29 న బ్లాక్ డైమండ్ స్టేడియం, జెకె కాలనీ నందు సాయంత్రం 6:00 గంటల నుండి బతుకమ్మ సంబురాలు మరియు ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించబడునని ఉత్తమ బతుకమ్మ విజేతలకు



బహుమతి ప్రధానం చేయబడునని, కావున సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు మరియు పరిసర ప్రాంత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. అని అధికారం ప్రతినిది అజ్మీర తుకారాం అన్నారు.

## అమెరికాలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తున్న ఎన్నారై

**అమెరికాలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించిన....**

**యల్మారెడ్డి నరేందర్ రెడ్డి.**

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28 (ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న బతుకమ్మ వేడుకలను కండంతరాలు దాటిన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ తెలంగాణలో చేస్తున్న వేడుకలను ఆదర్శంగా తీసుకొని, అమెరికాలోని వాషింగ్టన్ నార్త్ కరోలినా చార్లెట్ లో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు యల్మారెడ్డి సత్యనారాయణ రెడ్డి కుమారుడు కాంగ్రెస్ ఎన్నారై ప్రెసిడెంట్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి.ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ఘనంగా నిర్వహించుకునే వేడుక బతుకమ్మ మహిళలు సాంప్రదాయబద్ధంగా తిరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి



మహిళలు ఎంతో ఘనంగా వేడుకల్లో పాల్గొంటారు. అదే సాంప్రదాయాన్ని అమెరికాలో సైతం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అమెరికాలోని తెలుగు మహిళలతో పాటు స్థానిక మహిళలు కూడా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ సాంప్రదాయాలను వారెంతో గౌరవిస్తున్నారని అమెరికాలోని తెలుగు ప్రజలతోపాటు అక్కడ స్థానిక ప్రజలు ఈ సాంప్రదాయాలను గౌరవిస్తున్నారు అంటే బతుకమ్మను ఎంత ప్రాముఖ్యతను సంతరించుకుందో మనకు అర్థమవుతుందని ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గత పాలకులు ఎవరు చేయలేదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముందుగా అందరికీ ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## నిత్య స్మరణీయుడు జాషువ

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** తెలుగు సాహిత్యంలో నిత్య స్మరణీయుడు మహాకవి గుర్రం జాషువానిలుస్తాడని ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజా మనోహరరాజు అన్నారు ఆదివారం నాడు మహాకవి గుర్రం జాషువా 130 లో జయంతి సందర్భంగా , జాషువా సాహిత్య వేదిక ఖమ్మం అధ్యక్షులు ప్రముఖ కవి విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రముఖ కవి విమర్శకులు పరిశోధకులు కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు బన్న అయిలయ్య కు మన కాలపు జాషువా అవార్డు ను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాషువా జీవితానికి అయిలయ్య జీవితానికి దగ్గర పోలికలు ఉన్నాయన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో నలభై ఏళ్లుగా కవిగా పరిశోధకుడిగా, పరాశోధనా మార్గదర్శిగా అనేక లోతైన పరాశోధనలు చేయించారని తెలిపారు. అనంతరంఅవార్డుని అందజేశారు ఈసందర్భంగా అయిలయ్య ప్రతిస్పందన గా మాట్లాడుతూ ఖమ్మం లో జాషువా అవార్డు తీసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. సాహిత్యానికి నిత్య కేంద్రంగా ఉంటూ రెండు రాష్ట్రాల్లో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఇల్లందు, తొర్రూరు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా. వై. చిన అప్పయ్య, డా. బి. రాములు, గౌరవ అతిథులుగా కొత్తపల్లి గురుప్రసాద్, పంజాల అయిలయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, వురిమళ్ల సునంద డా. బాలు నిర్మల, జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికనా రిజర్వేషన్ ఖరార్ చేయాలి

**- నోముల భానుచందర్**

టేకులపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :



టేకులపల్లి మండల కేంద్రంలో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం మండల కమిటీ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మాట్లాడుతూ జడ్పీటిసి, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ వార్డులు జనాభా కనుగుణంగా కాకుండా ఇష్టాను రీతిలో రిజర్వేషన్ కల్పించడం సరైనది కాదని ఆయన డిమాండ్ చేశారు . గత ఎన్నికల్లో ఎలా అయితే రిజర్వేషన్ కల్పించారో ఆ ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించకపోవడం దీని వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. అదేవిధంగా రొటేషన్ పద్ధతిలో కాకుండా జనాభా ప్రాతిపదిగిన రిజర్వేషన్ కల్పించకపోవడంతో తీవ్రమైన అభివృద్ధికి నష్టం కలిగే అవకాశం ఎక్కువగా ఉందని, వెంటనే రిజర్వేషన్ ప్రక్రియను పున పరిశీలించి తక్షణమే డ్రా పద్ధతి కాకుండా పాత పద్ధతి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని లేనిపక్షంలో న్యాయస్థానాన్ని అనుసరించాల్సి వస్తుందని వారు అన్నారు. ఈ ప్రక్రియను సర్దుబాటు చేయాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటి కైన ప్రభుత్వం జనాభా పతిపదం గా రిజర్వేషన్ కల్పించాలని లేనిపక్షంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో దశ వారిగా ఆందోళన కార్యక్రమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్, మండల అధ్యక్షులు కోడెం రవి, నాయకులు భూక్య లక్ష్మణ్, జార్జి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగరాజు యాదవ్ జన్మదిన వేడుకలు

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:



అఖిలభారత యాదవ మహాసభ ఇల్లందు మండల అధ్యక్షులు పుట్ట ఉపేందర్ యాదవ్ లక్క ఉపేందర్ ఆధ్వర్యంలో పగడాల నాగరాజు యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఇల్లందు ప్రభుత్వ హస్పటల్ లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రోగులకు పుట్టా ఉపేందర్ యాదవ్ లక్క ఉపేందర్ ఆధ్వర్యంలో పాలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది మా అన్న పగడాల నాగరాజు యాదవ్ నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని ముందు ముందు మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆ శ్రీకృష్ణ పరమాత్మను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పుట్ట శ్రీనివాస్ యాదవ్, వీర్ల శ్రీకాంత్ యాదవ్, లక్క అఖిల్, లక్క మహేష్, పొన్నాల అనిల్ , నిఖిల్ , కసరా బోయిన ధనుష్, సురేష్ బండి అంజి తదితరులు పాల్గొన్నారు



## పూసుకుంట ఆదివాసీలకు సౌకర్యాలు కల్పించాలి

*దమ్మపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

మండలంలోని మారుమూల ప్రాంతమైన పూసుకుంట ఆదివాసీలకు అన్ని వసతులతో సౌకర్యాలు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పూసుకుంట గ్రామంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ



పూసుకుంట గ్రామానికి తక్షణం బిటి, తారు రోడ్డు నిర్మించాలని ఇంకా అవసరమైన చోట కల్వర్టులు వంతెనలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ నివసిస్తున్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, వీధులలో సిమెంట్ రోడ్లు నిర్మించాలని, ప్రతి బజారుకు విద్యుత్ కరెంట్లు వేసి వీధి దీపాలు వెలిగించాలని కోరారు. పోడు సాగుదారులందరికి పట్టా హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇవ్వాలని, వలస ఆదివాసి బిడ్డలను ప్రభుత్వ పరంగా వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని, అంగన్‌వాడి బిల్డింగ్ నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో ముదిగొండ రాంబాబు, ఊకంటి రవికుమార్, దొడ్డా లక్ష్మీ మ్రనారాయణ, మడివి విజయ్, సోడే ఉమేష్, మడివి గంగులు, మడివి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాశీ అన్నపూర్ణదేవి అవతారంలో అమ్మవారు

### ఘనంగా సూర్య నమస్కారాలు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*





మండల కేంద్రం అశ్వారావుపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 50వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ కాశీ అన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో అమ్మవారికి ఉదయం నుండి విశేష పూజా కార్యక్రమాలు కుంకుమ పూజలు అభిషేకాలు అలంకరణలు ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో సూర్య నమస్కారాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం పలు రకాల పూలతో తయారు చేసిన బతుక మ్మలను ఆలయానికి యువ తులు, మహిళలు పెద్ద ఎత్తున తీసుకు వచ్చారు. బతుకమ్మల చుట్టూ బతుకమ్మలతో ఆడపాడి సందడి చేశారు. అనంతరం వాటిని చెరు వులో నిమజ్జనం చేశారు. మండలంలోని నారం వారిగూడెం కాలనీ వద్ద వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ వఆలయంలో అమ్మవారు భక్తులకు శాకాంబరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

## భద్రాచలం తరలిన ఆదివాసీలు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆదివాసీలు భద్రాచలానికి





తరలి వెళ్ళారు. భద్రాచలంలో ఆదివారం నిర్వహించతలపెట్టిన ఆదివాసీ ధర్మయుద్దానికి పలు గ్రామాల ఆదివాసీలు వారి వారి గ్రామాల్లో ఆదివాసీ జెండాలను ఎగుర వేస్కిజె ఆదివాసీ నినాదాలతో పలు వాహనాల్లో బయలు దేరి వెళ్ళారు. మండలంలోని నారంవారిగూడెం కాలనీలో నాయకపోడు తెగ, కొత్తూరు గ్రామా నికి చెందిన ఆదివాసీలు ఆదివాసీ ధర్మయుద్ధం కార్యక్రమానికి తరలి వెళ్ళారు. ప్రభుత్వం ఆదివాసీల డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు.

## వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### శ్రీ చండీదేవి రూపంలో అమ్మవారు

*దమ్మపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

దమ్మపేట మండల వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు 7వ రోజు వైభవోపేతంగా జరుగుతున్నాయి. దమ్మపేట పట్టణంలోని పాల్వంచ రోడ్‌లో ఏర్పాటు చేసిన మండపంలో, గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు



చేసిన మండపం వద్ద, గాయత్రీ ఆశ్రమాలలో అమ్మవార్లు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమివ్వగా పలువురు దర్శించుకొని పూజా కార్యక్రమాలు జరిపారు. దమ్మపేట గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారు భక్తులకు శ్రీ చండీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. సాయంత్రం పలుచోట్ల బతుకమ్మ ఆటపాటలు అలరించాయి.




## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... ఆడి పడిన మహిళలు

### అలరించిన పిల్లల నృత్యాలు

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :*

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ... బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అంటూ మహిళలు ఆడి పాడారు. పిల్లల నృత్యాలతో బతుకమ్మ సంబరాలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ అద్దం పడుతుంది. మండల కేంద్రంలో గాంధీ బొమ్మ సెంటర్, దారా మల్లికార్జునరావు కాంప్లెక్స్, కార్పెంటర్ కాలనీ, మోడల్ కాలనీ, అర్బన్ కాలనీలలో బతుకమ్మలను మహిళలు పెద్ద ఎత్తున రంగురంగుల పువ్వులను పేర్చి బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మల చుట్టూ ఆడుతూ పాడుతూ చేసిన నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి. మహిళలందరూ సంప్రదాయ దుస్తులతో ఒకే వేదిక వద్దకు చేరుకొని బతుకమ్మల చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణంలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారు. పిల్లలు చేస్తున్న కోలాట నృత్యాలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలకు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

## రామన్నగూడెం రైతులతో మాట్లాడిన తహశీల్దార్

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టరేట్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రామన్నగూడెం ఆదివాసీ రైతులతో తహశీల్దార్ రామకృష్ణ ఆదివారం మాట్లాడారు. 7వ



రోజు శిబిరం వద్దకు వెళ్ళిన తహశీల్దార్ సర్వేనెంబర్ 30,36,39లో ఉన్న భూ సమస్య పరిష్కారం కోసం అక్టోబర్ 6 నుండి రెవెన్యూ!!అటవీ శాఖ అధికారుల మధ్య జాయింట్ సర్వే నిర్వహించడం జరుగుతుందని దీక్ష విరమించాలని కోరారు. దీనిపై రామన్నగూడెం ఆదివాసీ రైతులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నుండి అటవీ!!రెవెన్యూ శాఖల జాయింట్ సర్వేను నిర్వహించడం కోసం ఆర్డర్స్ కాపీని ఇస్తేనే దీక్షను విరమించడం జరుగుతుందని తెలిపారు.

# గ్రామాల లింకు రహదారులకు ప్రాధాన్యత

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్

*కారేపల్లి సెప్టెంబర్ 28ప్రభాతవార్త*

అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని మండలంలో గ్రామాల్లో లింకు రహదారులకు ప్రాధాన్యత ఇస్తామని రాజకీయాల కతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని ఆర్థిక ఇబ్బందులు ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఎన్నికల హామీలను సంపూర్ణంగా నెరవేరుస్తున్నామని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం భాగ్యనగర్ తండా నుండి సోలార్ ప్లాంట్ వరకు ఒక కోటి 70 లక్షలు బజ్జ తండా గిద్దవారిగూడెం మధ్య 80 లక్షల రూపాయలతో అతను ఉన్న బీటీ నిర్మాణ పనులకు ఆదివారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూసింగరేణి మండలంలో ఇప్పటికే కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాల మధ్య లింకు రహదారులు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని అంతర్ రహదారులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతనంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. సింగరేణి



మండలం లో 3 వేలకు పైగా రేషన్ కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు.గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు ఎదురైనా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నమని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసేందుకు ప్రజల సొమ్మును విచ్చలవిడిగా ఖర్చు చేయడంతో ప్రస్తుతం ప్రభుత్వానికి నిల్వ బడ్జెట్ తో పాటు ఆదాయం లేకపోవడం తో హామీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన వివరించారు.ఎన్ని ఆటంకాలు ఎదురైనా రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 లకు వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తూ జనవరి 26 నుండి రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,పథకాలను ప్రవేశపెట్టి దశలవారీగా ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీని విడతల వారీగా విడుదల చేసి రైతుల వడ్డీలు చెల్లించి రుణమాఫీ చేశామని గొప్పలుగా చెప్పుకున్నారని ఆరోపించారు.అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికేకార్యాచరణ రూపొందించి, ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోకారేపల్లి సీఐ తిరుపతి రెడ్డి ఎస్సై బైరు గోపి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు సొసైటీ డైరెక్టర్ లు గుగులోతు హీరాలాల్ అడ్డగోడు ఐలయ్య మాజీ ఎంపీపీ భానోత్ దేవుల నాయక్ బానోతు రామ్మూర్తి నాయక్ ధారావత్ వినోద్ నాయక్ గుర్రం కిట్టు కిలారి వెంకట లక్ష్మి ॥ అప్పారావు సొసైటీ డైరెక్టర్ హీరాలాల్ బోడ రవి ఎస్ వీరభద్రం మేదరి వీర ప్రతాప్ టోనీ హేమలత బాలాజీ నాయక్ బోడ రవి మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు బోడ సెట్ రామ్ పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ ఆంగోత్ మాత్రు నాయక్ సంతోష్ ధారావత్ భీముడు ఈశ్వరి నందరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజన్సీ సమస్యలు పట్టని ప్రభుత్వం

*కారేపల్లి: సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

ఏజన్సీ ప్రాంతాలలో సమస్యలు ప్రభుత్వాని పట్టటం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు విమర్శించారు. మాణిక్యారం ఉమ్మడి గ్రామపంచాయతీలో సమస్యలపై ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. మొట్లగూడెం నుండి మాణిక్యారం వరకు పాదయాత్ర సాగింది. మాణిక్యారం, చింతలపాడు, మొట్లగూడెం, కొత్తగుంపు గ్రామాల్లో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రహదారి, రైల్వే అండర్ బ్రిడ్జిలో నిల్వ నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు పాద యాత్ర బృందానికి తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ మాణిక్యారం!! మొట్లగూడెం గ్రామాల మధ్య ఆరు కిలోమీటర్ల రహదారి అసంపూర్తిగా మిగిలి అవస్థలు పాలు చేస్తుందన్నారు. ఈ రహదారికి ఫారెస్టు అనుమతుల ఆటంకం, బిల్లులు చెల్లింపుల జాప్యం వంటి కారణాలతో నిలిచిపోతూ వస్తుందన్నారు. 15 ఏండ్లుగా ఈ రహదారి పనులు సాగటం లేదన్నారు. ప్రస్తుతం కంకర వేసి బీటీ ఆగి పోయిందన్నారు. రైల్వే శాఖ కారేపల్లి!!చీమలపాడు రైల్వే ట్రాక్ చింతలపాడు వద్ద ఉన్న రైల్వే గేటు ను తొలగించి అండర్ బ్రిడ్జి నిర్మాణం చేసిందన్నారు. ఈ బ్రిడ్జితో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు మరింత బాధలు తప్పటం లేదన్నారు. వర్షాకాలంలో నిరంతరంగా అండర్ రైల్వే బ్రిడ్జిలో నీరు నిల్వ ఉండి రాక పోకలు సాగటం లేదన్నారు. ప్రయాణికులతో పాటు చేను పనులకు వెళ్లటానికి రైతులు నడుము లోతు నీటిలో నుండి వెళ్ళాల్సి వస్తుందని తెలిపారు. గతంలో అండర్ బ్రినీటిలో పడి బాలుడు మృతి ఘటన ఉందన్నారు. బ్రిడ్జిలో నీరు నిల్వ లేకుండా రైల్వే శాఖ చూడాలన్నారు. ఊట్కూర్!!ఎర్రబోడు!!గాదెపాడు ఆర్టీసీ బస్ నిలిచివేశారని దానిని



పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఏజన్సీలో ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపై స్పందించి పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం కాకుంటే బాధిత గ్రామాల ప్రజలను సమీకరించి పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్, దారావత్ వినోద్, సీపీఐ(ఎం) మండల నాయకులు కే.ఉమావతి, కరపటి సీతారాములు, పోతర్ల నాగేశ్వరరావు, భూక్యా ఈర్యా, గుగులోత్ బాబురావు, వాంకుడోత్ సతీష్, దూడా రాములు, వాంకుడోత్ బాబురావు, భూక్యా నాగేశ్వరరావు, వల్లపు లింగయ్య, రమేష్, రాజమ్మ, వీరమ్మ, సునిత, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యారంలో బతుకమ్మ సంబురాలు

*కారేపల్లి: సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*



కారేపల్లి మండలం మాణిక్యారంలో ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను జరిపారు. మను వాదాన్ని వ్యతిరేకిద్దాం... మహిళ హక్కులపై పోరాడుదాం.. అంటూ బతుకమ్మ సంబురాలను జరిపారు. మహిళలు బతుకమ్మలను పేర్చి గ్రామకూడలీలో ఉంచి పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ సంబురాం జరిపారు. ఈసందర్బంగా ఐద్వా మండలకార్యదర్శి కే.ఉమావతి మాట్లాడుతూ మహిళ ఐక్యతకు చిహ్నాం బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో బతుకమ్మ కులమతాలకు అతీతంగా ప్రజలకు ఐక్యం చేసిన పండుగని అన్నారు. ఆదే స్పూర్తితో నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షత, వేధింపులపై పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు మేకల స్వరూప, పోతర్ల సునిత, రేపాకుల సుగుణమ్మ, బూసరాజు నాగమణి, వల్లపు వీరమ్మ, రాజమ్మ, సక్కుబాయి, రమ్య, మోనిక, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చండీ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం

*కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:*


దేవి శరన్నవరాత్రి ఉత్స వాలు కామేపల్లి మండలంలో అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరిగాయి.ఏడవ రోజు అయిన ఆదివారం దుర్గాదేవి చండీమాత అలం కారంతో దర్శనమిచ్చింది.మండల కేంద్ర మైన కామేపల్లి లో ఎంపీ సెంటర్ లోనూ, గురు మందిరంలో,రామకృష్ణాపురం,శ్రీ రాంనగర్ తండాల్లో ఏర్పాటు చేసిన మం డపాలలో దుర్గాదేవి చండీమాత అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చింది.అనేక మంది మహిళలు,భక్తులు పూజలు నిర్వ హించారు.అనంతరం మహా చండీ హో మం జరిగింది.ఎంపీ సెంటర్ లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సు మారు వెయ్యి మందికి పైగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నదా నాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నిర్వాకులు మహంకాళి రామ నర్స య్య గుప్తా,మహంకాళి వినయ్ కుమార్,వివిధ పార్టీలకు చెందిన జిల్లా,మండల నాయ కులు అంతోటి అచ్చయ్య,అజ్మీర రాందా స్ నాయక్, భాగం రంగారావు, బాగం రామారావు,భూక్య శ్రీను నాయక్, సీనియ ర్ జర్నలిస్ట్ కోటగిరి రాము,నాగు బండి హనుమంతరావు, సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య, డాక్టర్ పూజల శివకృష్ణ,భవాని మాలాధారులు,ఉత్స వ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కామేపల్లి ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

*కామేపల్లి, సెప్టెంబర్ ప్రభాతవార్త :*




కామేపల్లి మండల ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలకు రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు.ఎంపీపీ స్థానం ఎస్టి మహిళకు, జడ్పిటిసి స్థానం మహిళా జనరల్ కు కేటాయించారు.అదే విధంగా మండల పరిధిలోని 12 ఎంపీటీసీ స్థానాలకు కూడా రిజర్వేషన్లు ఖరారు చేశారు. కామేపల్లి ఎంపీటీసీ స్థానం జనరల్ కు కేటాయించారు. అదే విధంగా గోవింద్రాల జనరల్, జాస్తిపల్లి ఎస్టీ మహిళ, కొమ్మినేపల్లి ఎస్టీ, లింగాల ఎస్టి మహిళ, మద్దులపల్లి జనరల్ మహిళ, ముచ్చర్ల 1 ఎస్టి, ముచ్చర్ల 2 జనరల్ మహిళ, నెమలిపురి, గరిడేపల్లి జనరల్, పింజరమడుగు ఎస్టి మహి, పొన్నెకల్లు జనరల్ మహిళ, ఊట్కూరు ఎంపీటీసీ స్థానాన్ని ఎస్ టి కి కేటాయించారు.

## విద్యుద్ఘాతంతో గేదె మృతి

*కారేపల్లి సెప్టెంబర్ 28 ప్రభాత వార్త:*



విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం విశ్వనాధపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. విశ్వనాధపల్లికి చెందిన దొంతు దాసు తన పాడి గేదె ను ఆదివారం మేతకు గ్రామ సమీపంలోని సుబాబుల్ తోటకు తీసుకెళ్లాడు. సుబాబుల్ తోటలో వ్యవసాయ బావులకు వెళ్ళు విద్యుత్ 3లైన్ వైరు తెగి నెలపై పడి ఉంది. మేతకు వెళ్ళిని గేదె ఆ విద్యుత్ వైరు తాకి అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన రైతు దాసు వెంటనే గ్రామస్తులకు తెల్పటంతో ఆ 3లైన్ విద్యుత్ ని నిలిపివేశారు. దీనికి సంబంధించి బాధిత రైతు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు.

## రిజర్వేషన్లలో ఎస్సీలకు అన్యాయం.



*కారేపల్లి, సెప్టెంబర్ 28,: ప్రభాతవార్త*

సింగరేణి మండలంలో రాబోయే స్థానిక ఎన్నికలలో భాగంగా రిజర్వేషన్లు చేయగా ఆ రిజర్వేషన్లలో ఎస్సీలకు ఒక్క ఎంపీటీసీ సీటు ఇవ్వకపోవడం షెడ్యూల్ కులాలమైన మాకు అన్యాయం జరిగిందని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు ఎస్సీలకు గతంలో రెండు ఎంపీ టిసి సీట్లు ఉండేవని గడిచిన ఈ 10 సంవత్సరాల లో ఇప్పుడు ఒక సీటు కూడా ఇవ్వకపోవడం షెడ్యూల్ కులాలను అవమానపరిచే విధంగా ఉందని ఇకనైనా మమ్ములను గుర్తించి మాకు రెండు ఎంపీటీసీ స్థానాలను రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ ప్రాతిపదికన మాకు ఏర్పాటు చేయాలని వారుకోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తప్పకుండా మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదర్ల రాములు తలారి చంద్రప్రకాష్ ఆదెర్ల శంకర్రావు అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ భోగిళ్ళ వెంకటేశ్వర్లు అంబేద్కర్ యువ జన సంఘం గ్రామ అధ్యక్షులు సోమందల నాగరాజు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఆదేర్ల రామారావు పిట్టల నాగరాజు సోమందుల రాములు మేదరి టోనీ వీర ప్రతాప్ తడికమల్ల నరేష్ తోగరు హరీష్ నంద నూరి సురేష్ కొమ్ము ఉపేందర్ వేమూరి తామస్ భయ్యా నాగేశ్వరరావు చీకుర్తి రవీందర్ మేదరి రాజా గంపల వేణు తదితరులు పాల్గొన్నారు

## దేశం కోసం ఉరికంభం ఎక్కిన యోధుడు భగత్ సింగ్..

**- జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే...**

*సత్తుపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :*



దేశం కోసం దేశస్వతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరితాళ్ళను ముద్దాడిన యోధుడు భగత్ సింగ్ అని ఆయన ఆశయాన్ని కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నివాళిని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. సిపిఐ భగత్ సింగ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపాలిటీ ఆఫీస్ దగ్గర భగత్ సింగ్ 118 జయంతి వేడుకలు ఆదివారం విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశం కోసం తెల్లవారిన ఎదిరించి క్షమాభిక్ష పెడతామని అడిగిన దానిని తోసిపిచ్చి ఉరితాడును ముద్దాడిన యోధుడు భగత్ సింగ్ అని అతి చిన్న వయసులోనే లాలా లజపతిరాయ్ పై బ్రిటిష్ ప్రభుత్వం చేసిన లాఠీచార్జి చార్జివ్యతిరేకిస్తూ అందుకు కారణమైన బ్రిటిష్ అధికారిని తుపాకితో కాల్చి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నిలదీంచి పోరాడిన యోధుడు భగత్ సింగ్ అని ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగాలనిఎమ్మెల్యేపిలుపునిచ్చారు. భగత్ సింగ్ కలలుగన్న సమసమాజ స్థాపన కోసం అంతరాలేని సమాజం కోసం లౌకిక భారతదేశ రక్షణ కోసం ప్రజాస్వామ్యం రాజ్యాంగ ని కాపాడుకునే దానికోసం ప్రతి ఒక్కరూ పోరాడవలసిన అవసరం ఉందని అలాంటి పోరాటం నిర్వహించటమే భగత్ సింగ్ కి మనమిచ్చే ఘనమైనని అని దండు ఆదినారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి కాంగ్రెస్ పార్టీ పట్టణఅధ్యక్షులు గాదె చెన్నకేశవరావు సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, పింగళి సామేలు, కమల్ భాష,సిపిఐ టౌన్ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య,రజక సంఘం అధ్యక్షులు వెరివాడ నాగభూషణం,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కే రంజాన్ బి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, కిషోర్,దొడ్డ గోపాల్ రావు,వైఎస్ నాయకులు హమీద్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా వేంసూర్‌లో రేబిస్ టీకా అవగాహనా సదస్సు

వేంసూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:




వేంసూరు మండల కేంద్రం లోని ప్రాథమిక పశువైద్య కేంద్రం లో రేబీస్ టీకా మరియు అవగాహనా సదస్సు సెప్టెంబర్ 28 న ఆదివారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా వేంసూరు మండలం లోని 72 కుక్కలు, 4 పిల్లులకు ఉచితంగా రేబీస్ టీకా వేశారు. ఈ సందర్భంగా వేంసూరు మండల పశువైద్య అధికారి డా" కె. రాజశేఖర్ మాట్లాడుతూ కుక్కలు రేబీస్ రోగం బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రేబీస్ టీకా ఇప్పించుకోవాల్సిన అవశ్యకతను గురించి వివరించారు. కుక్క కాటుకు గురైన వారు వెంటనే గాయాన్ని శుభ్రంగా కడిగి వెంటనే దగ్గర్లోని మనుషుల ఆసుపత్రి కి వెళ్లి ప్రపంచ ఆరోగ్య సంస్థ నియమావళి ప్రకారం 5 సార్లు రేబీస్ టీకా వేయించుకోవాలని తెలిపారు. రేబీస్ వ్యాధి వల్ల మరణించే వారి లెక్కల్లో(డబ్ల్యూహెచ్ఓ)లెక్కల ప్రకారం భారత దేశం 36 తో మొదటి స్థానం లో ఉన్నది అని చెప్పారు. ఈ మధ్యకాలం లో రేబీస్ రోగం బారిన పడి మరణించిన వారి సంఘటనలు గుర్తుచేశారు. ఒకసారి రేబీస్ వ్యాధి లక్షణాలు కనిపిస్తే ఆ మనిషి బ్రతకడం కష్టమే కానీ అది రాకుండా 100 పెంపుడు జంతువులకు టీకా వేయించడం ద్వారా నివారించుకోవచ్చునని అన్నారు. పౌరులందరూ రేబీస్ వ్యాధి నీ పూర్తిగా నిర్మూలించడానికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, బయోలాజికల్. ఈ(బి. ఇ)కంపెనీ కి చెందిన రీజనల్ మేనేజర్ షేక్. ఉద్దండు, గ్రామ పెద్దలు, మరియు మండల పశువైద్య సిబ్బంది శివరామకృష్ణ, అశోక్, జైనాల. రామక్రిష్ణ, గోపాల మిత్రలు, జంతు ప్రేమికులు, కుక్కల, పిల్లుల యజమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి మండల పశు వైద్య అధికారులు మరియు సిబ్బంది ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

## దొడ్డపనేని సందీప్‌కు ఏఎంసి డైరెక్టర్ శుభాకాంక్షలు

*కల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన దొడ్డపనేని సందీప్ ఒక రైతు కుటుంబంలో జన్మించి హాస్టల్లో చదువుకొని గ్రూప్ వన్ లో పాస్ అయి రిజిస్టర్ ఆఫీసర్ గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రిజిస్టర్ పట్టా అందుకొని పుట్టిన ఊరికి, కన్నతల్లిదండ్రులకి మా కుటుంబానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టిన సందీప్ కి మన కుటుంబం తరఫున ఇవే మా ఆర్థిక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కల్లూరు, పెనుబల్లి మండలాల ఏఎంసి డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు తెలిపారు.

# బీరోలు గ్రామంలో రేబీస్ అవగాహన సదస్సు..

### గ్రామస్తులకు రేబిస్ వ్యాధిపై అవగాహన... 75 కుక్కలకు యాంటి రేబీస్ టీకాలు వేసిన పశు వైద్యాధికారి డా" షేక్ జానీ

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28(ప్రభాత వార్త)*



మండల పరిధిలో బీరోలు గ్రామంలో ఆదివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం కార్యక్రమం పశు వైద్యులు డా" షేక్ జానీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించడం, దానిని నివారించే మార్గాలను వివరించడం, పెంపుడు జంతువుల టీకాలు వేయడం వాటిని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే రేబిస్ వ్యాధి లక్షణాలు, అది ఎలా వ్యాపిస్తుంది, మరియు దాని నివారణ మార్గాల గురించి కూడా గ్రామ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా డా" షేక్ జానీ మాట్లాడుతూ.. కుక్కలు, పిల్లులు వంటి పెంపుడు జంతువులకు రేబిస్ టీకాలు వేయించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చుని, జంతువుల యాజమాన్యంపై వీధి కుక్కలు, పిల్లుల పట్ల జాగ్రత్త వహించాలని, వాటి కాటు లేదా గీతలను పసిగట్టి నివారించుటకు తగిన వైద్యం చేయించుకోవాలని తెలిపారు. ఒకవేళ జంతువు కరచినప్పుడు లేదా గీరినప్పుడు వెంటనే చేయాల్సిన ప్రథమ చికిత్స ను చేయించుకోవాలన్నారు. అవసరమైన వారికి ప్రభుత్వ పథకాలు, టీకాల ప్రభుత్వ ధవఖానలో అందుబాటులో ఉంటాయని ఉపయోగించుకోవాలని తెలిపారు. రేబిస్ ప్రాణాంతకమైన వ్యాధి అని, ఇది జంతువుల నుండి మనుషులకు వ్యాపిస్తుందని, లక్షణాలు కనిపించిన తర్వాత రేబిస్‌కు చికిత్స లేదు, కానీ వ్యాధి నివారించవచ్చునని, పెంపుడు జంతువులకు టీకాలు వేయడం మరియు జంతువుల కాటు నుండి రక్షణ పొందడం ద్వారా వ్యాధిని నివారించవచ్చు అని, అవగాహన కల్పించడం ద్వారా రేబిస్ వ్యాధి వ్యాప్తిని అరికట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడగలుగుతామని ఆయనతెలిపారు. అనంతరం 75 కుక్కలకు!!!ఉచితంగా రేబీస్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారిణి డా. భవిత, వెటర్నరీ అసిస్టెంట్ మల్సూర్, అటెండర్ బాబురావు, గోపాలమిత్ర నారాయణ, పాల్గొన్నారు.

## ధర్మ యుద్ధం సభకు భారీగా తరలిన ఆదివాసీలు

**బూర్గంపహాడ్ ,సెప్టెంబర్ 29 ,ప్రభాతవార్త:** భద్రాచలంలో జరిగిన ఆదివాసీల ధర్మ యుద్ధం సభకు ఆదివారం మండల వ్యాప్తంగా ఆదివాసీలు భారీగా తరలి వెళ్లారు. ఆదివాసీ సంఘం నాయకులు కార్యకర్తలు మహిళలు ర్యాలీలుగా బయలుదేరి వెళ్లారు. ఆదివాసీల హక్కుల ఐక్యతకు నిదర్శనం గా నిలిచిన సభకు గ్రామాల వారీగా తరలి వెళ్లారు.




## కళాక్షేత్రంలో వినోదాల విరిజల్లు

**- హాస్యప్రియులకు పసందైన నవ్వుల విందు**

**- మొగిలి ఎంటర్టైన్ మెంట్స్ కామెడీ షో కు విశేష స్పందన**

ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:




ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన మొగిలి ఎంటర్టైన్ మెంట్స్ ఆనందో బ్రహ్మ కామెడీ షో కళాకారులకు వినోదాన్ని పంచగా హాస్యప్రియులకు పసందైన నవ్వుల విందు లభించింది. జబర్దస్త్ హాస్య నటులు అప్పారావు, గడ్డం నవీన్, మోహన్ ల హాస్య గుళికలు నవ్వులు పూయించాయి. హాస్య ప్రియులు కడుపుబ్బ నవ్వేలా స్కిట్లు సాగాయి. డ్రామా జూనియర్స్ వండర్ కిడ్ గుణసాయి తన స్కిట్ తో ఆకట్టుకోగా తడాఖా విన్నర్ బాబా షరీఫ్ మిమిక్రీ, ప్రముఖ ఇంద్రజాలికుడు కేవీ చారి ప్రదర్శనలు అలరించాయి. ఫైర్ డ్యాన్సర్ ఈశ్వర్ బహుదూర్, కమేడియన్ జల్లేపల్లి రమేష్, జబర్దస్త్ ఫేం మిమిక్రీ సుధాకర్ ల మూకాభినయం ప్రేక్షకుల మెప్పు పొందింది. బేబి సుప్రజాదేవి భరతనాట్యం, సంతోష్ అకాడమీ సినీ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తొలుత సీనియర్ నటులు, రచయిత, దర్శకులు ఎన్. కాంతేశ్వరరావు, మొగిలి ఎంటర్టైన్ మెంట్స్ అధినేత గుణకర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది జల్లా లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా మిత్రా గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత పార్వతీరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డా. కాపా మురళీకృష్ణ, ప్రముఖ న్యూరో సర్జన్ డా. జగదీష్, హోమియో వైద్యులు ఎంవియల్ నర్సింహారావు, సాయిశ్రీ హోమ్స్ అధినేత కమర్తపు శ్రీధర్, రచయిత దర్శకులు కొత్తపల్లి శేషు, రచయిత దర్శకులు డా. మద్దెల శివకుమార్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. భక్తిగీతాల గాయకులు నాగసాయి, రచయిత విద్యాసాగర్, సహ దర్శకులు రవి తోప్, గాయకుడు రామారావు కావేరి కార్యక్రమాన్ని పర్యవేక్షించగా పుసులూరి శ్రీలత వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# అవినీతి రహిత సమాజమే ఆర్టీఐ లక్ష్యం

**రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్ పి.వి.శ్రీనివాస్ వెల్లడి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*

అవినీతి రహిత సమాజమే సమాచార హక్కు చట్టం లక్ష్యమని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి..శ్రీనివాస్ వెల్లడించారు. నేలకొండపల్లి లోని బౌద్ధక్షేత్రం ను ఆయన సందర్శించారు. చరిత్ర కలిగిన బౌద్ధక్షేత్రం నిర్వహణ, కనీసం చరిత్ర తెలిపే బోర్డులు కూడ తప్పు పట్టి ఉండటం, జంగిల్ క్లియరెన్స్ లేకపోవటం, విరిగిన బొమ్మలు, అడవిని తలపించే విధంగా ఉండటం పట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం, స్థానిక సిద్ధార్థ యోగా ఆశ్రమంను సందర్శించారు. ఈ సందర్భంగా పి.వి. శ్రీనివాస్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల వజ్రాయుధం అన్నారు. ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతీ పైసా ప్రజలకు తెలియాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ పాలన పారదర్శకత, నిధులు వినియోగం, నిర్ణయాలు పారదర్శకంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో 17 వేల వరకు కేసులు పెండింగ్ లో ఉండగా వాటిలో 13 జిల్లాల్లో పర్యటించి దాదాపు 7 వేల కు పైగా కేసులు పరిష్కారం చేసినట్లు ఆయన చెప్పారు. 10 జిల్లాల్లో ఒక్క కేసు లేకుండా చేసినట్లు ఆయన చెప్పారు. ఊహాజనిత ప్రశ్నలు అడగకుండా రికార్డుల ప్రకారం యాక్ట్ లో వివరాలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ రికార్డు తనిఖీ చేసే హక్కు ప్రతీ ఒక్కరికి ఉందని అన్నారు. వచ్చే అక్టోబర్ 3వ తేదీ నుంచి సమాచార హక్కు చట్టం వార్షికోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసినట్లు ఆయన చెప్పారు. ఈ ఉత్సవాలకు సిఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ లు హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు. ఎంతో చరిత్ర కలిగిన బౌద్ధక్షేత్రం అభివృద్ధి ఇంకా జరగాల్సి ఉందన్నారు. పర్యాటకులు రావాలంటే టూరిస్టు స్పాట్ ప్యాకేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బౌద్ధక్షేత్రం అభివృద్ధి కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటక శాఖ అధికారులను కలిసి విషయంను వివరిస్తానని అన్నారు. క్షేత్రం ఆవరణం అంతా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా మొక్కలు, విగ్రహాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయన వెంట నేలకొండపల్లి తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ అల్లంరవికుమార్ నేలకొండపల్లి జెపిఒ షేక్.జానిమియా, జర్నలిస్టు చిర్ర రవి తదితరులు పాల్గొన్నారు.






# రోడ్డు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ కు తీవ్ర గాయాలు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానిక ఫోటోగ్రాఫర్ కైలాసపు రేణు కుమార్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి క్రింద పడటంతో తీవ్ర గాయాలైనాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంకు చెందిన కైలాసపు రేణుకుమార్ (40) అనే ఫోటోగ్రాఫర్ ఆదివారం బైక్ పై వెళ్తుండగా స్థానిక రామాలయం సమీపంలో బైక్ అదుపు తప్పి రోడ్డు పై క్రింద పడటంతో తీవ్ర గాయాలైయ్యాయి. తీవ్రంగా గాయపడిన కైలాసపు రేణు కుమార్ ను స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.



# గౌడ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

*కూసుమంచి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త) :*

కూసుమంచి గ్రామంలోని గిరక బాయి బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన దుర్గామాత మంటపం వద్ద మహా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ మహాఅన్నదాన కార్యక్రమాన్ని కూసుమంచి మండల ఎంపీడీవో రాంచంద్రరావు, కూసుమంచి ట్రైనీ ఎస్సై దివ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంచందర్ రావు మాట్లాడుతూ ప్రజలంతా సుఖశాంతులతో విలసిల్లాలని, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ క్రమంలో సుమారు పదిహేను వందల మందిరికి భోజనాలు ఏర్పాటు చేశారు. భారీ ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్ర ట్రైనింగ్ ఎస్సై దివ్య, విగ్రహదాత అర్వపల్లి నాగేందర్ ప్రసాద్, నాగమణి, చెన్న వెంకటరమణ, మంద నాగులు, విజయమ్మ మంద రాంబాబు, మంద నాగేశ్వరరావు, మంద చంద్రశేఖర్, నవ్య, మంద ప్రసాద్, సాయి, ఉదయ్, గని, నరేష్, మల్లేష్, ఉపేందర్, పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న, తాళ్ల పెల్లి ఉపేందర్, మధు, మోహన్ రావు, జానకి రామ్, సుమన్, బాను, అర్వపల్లి మధు, బెల్లంకొండ నాగన్న, బారి వీరభద్రం, గుండా ఉపేందర్ రెడ్డి, బీజేపీ నాయకుడు, అర్వపల్లి ఉపేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు, పొలంపల్లి నాగేశ్వరరావు, రనిల్ గౌడ్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త):*



ఈనెల 29వ తేదీన నేలకొండపల్లి మండలంలో పర్యటించనున్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ 29వ తేదీ ఉదయం 10 గంటలకు అమ్మగూడెం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీటీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. అలాగే, కొరట్లగూడెం, గువ్వలగూడెం గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలువురి మృతిని పురస్కరించుకొని ఆయా కుటుంబాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించనున్నారని ఆయన చెప్పారు. అంతేకాక, కోనాయిగూడెం, నేలకొండపల్లి గ్రామాలలో పలు సీసీ రోడ్ల కు మంత్రి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపన చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ పర్యటన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు పెంటమళ్ల పుల్లమ్మ, కొచ్చెర్ల శ్రీనివాసరావు, కొమ్మినేని పుష్పావతి, మేకల వెంకటేశ్వర్లు, కొమ్మినేని విజయాబాబు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 3న జరిగే బంద్ ను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త) :*

వక్ఫ్ బోర్డు సమస్యల పరిష్కారం కోరుతూ అక్టోబర్ 3వ తేదీన జరుప తలపెట్టిన బంద్ ను జయప్రదం చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక రథసారథి సాధిక్ అలీ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల అధ్యక్షుడు సుభాన్ మియా అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలు చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల అధ్యక్షులు కరీం, జానిమియా, నేలకొండపల్లి పట్టణ అధ్యక్షుడు ఎస్కె. సత్తార్, సభ్యులు ఎస్కె.రసూల్ ,ఎస్కె.రహీం, ఎస్కె సలాం, ఎస్కె జహీర్ ,ఎండి ఇస్మాయిల్, ఎండి షాకీర్ , ఎస్కె. బుజ్జి తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం.!

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28 (ప్రభాత వార్త )*

గ్రామంలో ప్రతి పేద కుటుంబాలకు ఆపద వస్తె అండగా ఉండేది బిఆర్ఎస్ పార్టీనే అని గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ అన్నారు.మండల పరిధిలోని రాజారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సామ నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను మరియు కోతుల దాడిలో గాయపడ్డ మందుల జానకమ్మ ను గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. అనంతరం వారి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు రూ.10000/ వేలు ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ,రాజారం గ్రామంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం ఎంతో సంతోషదాయకమని మృతుల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# హృదయం పదిలం..

**మన ఆరోగ్యం మన చేతుల్లో**

**నిత్యం పదుల సంఖ్యలో గుండెపోటుతో మరణాలు**

**నేడు ప్రపంచ గుండె దినోత్సవం**

**పాశ్చాత్య దేశాల కంటే మన దేశంలోనే గుండె జబ్బుల వృద్ధిరేటు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగించే విషయం. కరోనా కష్టం కాలం నుండి వయసుతో సంబంధం లేకుండా 30 నుండి 50 ఏళ్ల మధ్య వయసులో ఉన్న వారు ప్రతి నిమిషానికి నలుగురు గుండె పోటు జబ్బుతో చనిపోతున్నారని అంచనా. దీనికి గల కారణాలు, నివారణ మార్గాల గురించి ఒకసారి విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది.ముందు లక్షణాలేవీ కనిపించకుండా అకస్మాత్తుగా చిన్న వయసు లేదా మధ్య వయసులోనే హార్ట్ టాక్ తో మన తోటి ఉద్యోగులు, స్నేహితులు, బంధువుల్లో ఎవరో ఒకరు మరణించడం మనం చూస్తునే ఉన్నాం. నేడు ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా గుండె సమస్యలు ఉంచి తెలుసుకుందాం.**

**ఖమ్మం వైద్య విభాగం సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త )**

సాధారణంగా గుండె జబ్బులు పెరగడానికి కారణం మారుతున్న ప్రజల జీవన శైలి, స్తబ్దమైన యాంత్రిక జీవనం, నగరీకర, పెరిగిన మానసిక ఒత్తిడి, సమయపాలన లేని ఆహారం నియమాలు కారణమని గుండె వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. అంతేకాకుండా బి.పి., షుగరు, అధిక బరువుల మీద అదుపులేక పోవడం, క్రమం తప్పని వైద్య పరీక్షలని నిరక్ష్య చేయడంతో పాటు వాడాల్సిన మందుల విషయంలో అపోహ కలిగి ఉండటం.వ్యాయామం దైనందిన జీవితంలో ఓ భాగం అని తెలుసుకోలేక పోవడం ఒక కారణం అయితే !!నిద్ర లేమి వలన గుండె పో టుకు కారణమని వైద్య నిపుణులు తెలుపుతున్నారు.

**నివారణకు ఏమి చేయాలి ఎలా...?**

ఆహారం ఈ పూట కోసం ఈరోజు కోసం కాదు, రేపటి కోసం తినాలి. అంటే రేపటి ఆరోగ్యం కోసం ఈరోజు తినాలి అన్నట్టు ఆహారం తీసుకోవాలి. సమతు ల్యాహారాన్ని తీసుకోవాలి. కొంచెం కొంచెం ఎక్కువసార్లు తినాలి.పళ్ళ, కూరగాయలు, పీచు పదార్థాలు, ఆకుకూరలు, తృణ ధాన్యాలు సమృద్ధిగా తినాలి. ఉప్పు, మాంసం, స్వీట్లు, పాల పదార్థాలు తగ్గించు కోవాలి. క్రొవ్వు కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారం తక్కువగా తినాలి.ఒమెగా3 ఫాటీ ఆసిడ్స్ ఉన్న చేప, అవిశ, నువ్వులు ఎక్కువగా తీసుకోవచ్చు. ముఖ్యంగా ముఖ్యం గా మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా, ప్రాణాయామం, ఆటలు సృజనాత్మకతలని అభ్యసించాలి. జీవితం పట్ల సమస్యలపట్ల సానుకూల దృక్పథంతో వుండాలని అంటున్నారు వైద్య నిపుణులు.

**వ్యసనాలు దూరంగా ఉండాలి...**



**డాక్టర్ సీతారాం నాయక్**

గుండె వైద్య నిపుణులు ధూమ పానం పూర్తిగా మానేయాలి. కొత్తగా అలవాటు చేసుకోకూడదు. గుట్కా, పాన్ పరాగ్, జర్దాల జోలికి వెళ్లకూడదు. శరీరానికి తగినంత వ్యాయామం అవసరం.ఆకు కూరలు,పండ్లు తీసుకోవాలిమద్యపానం దుష్పలితాల గురించి వైద్య సలహా పొందాలి.

**బి.పి. షుగరు ఎప్పుడూ అదుపులో వుంచుకోవాలి.**



**.. డాక్టర్ గిరి సింహారావు**

ఆర్టీసీ సీనియర్ వైద్య నిపుణులు క్రమం తప్పని వైద్య పరీక్షలు, వైద్య సలహాలు పొందుతూ ఉండాలి. బరువు పెరగకుండా, తీసుకునే ఆహారంపై నియంత్రణ, వ్యాయామంపై శ్రద్ధ ఉండాలి. బిఎమ్ఐకి అనుగుణంగా బరువు పెరగకుండా చూసుకోవాలి కొన్ని అంకెలు, కొన్ని వైద్య గణాంకాల గురించి అవగాహన కలిగి ఉండాలి.పరగడుపు షుగరు వంద లోపు ఉండాలి.దయాస్టాలిక్ బిపి ఖీవందఖీ లోపు ఉండాలి. చెడు కొలెస్ట్రాల్ (యల్.డి.ఎల్) "వంద" లోపు ఉండాలి.. ట్రైగ్లిజరైడ్స్ (టి.జి.యల్.) "నూట యాభై" లోపు ఉండాలి.బాడీ మాస్ ఇండెక్స్ (బి.యం. ఐ.) 23.5కి దగ్గరగా ఉండాలి.రోజుకు 45 నిమిషాలు, 45 కిలోమీటర్లు నడవాలి. పొట్ట చుట్టుకొలత మగవాళ్లలో 90 సెం.మీ, ఆడవాళ్లలో 80 సెం.మీ. కంటె తక్కు వగా ఉండాలి. రోజుకి ఉప్పు 2300 మిల్లీ గ్రాములు వరకు తిన్నా ఫరవాలేదు.. మంచి కొలెస్ట్రాల్ (హెచ్. డి.యల్.) 40 కంటే ఎక్కువ ఉండాలి. లైపోప్రోటీన్ (ఎ) 20 కంటే తక్కువగా ఉండాలి.బి.పి, షుగర్ మాత్ర లే కాకుండాకొలెస్ట్రాల్ మాత్రలు స్టాటిన్ 20 మి.గ్రా .ఆంటీ ప్లేట్లెట్ మాత్రలు ఆస్ప్రిన్ 75 మి.గ్రా. గురించి వైద్యుణ్ని సంప్రదించి అవగాహన పెంచుకోవాలి. ఎందుకంటే గుండె జబ్బు, పక్షవాతం లాంటి జబ్బుల నివారణలో ఇవి చాలా ముఖ్యమైన మాత్రలు.ఏంజైనా గుండె రక్తనాళాలు మూసుకుపోయి రక్తసరఫరా తగ్గిపోవడం వల్ల ఛాతిలో బరువుగా, మంటగా వున్న నొప్పి వెనుక వీపులోకి, గొంతులోకి, భుజం మీదకి పాకడం. ఆయాసం కళ్ల తిరగడం, చెమ టలు పట్టడం, కడుపులో ఎసిడిటీ మంటలా ఉంటుంది.



**శరీరానికి గంట నడక అవసరం...గుండె నొప్పి వచ్చినప్పుడు సిపిఆర్ చేయాలి పేర్ల హర్ష తేజ గుండె వైద్యనిపుణులు**

శరీరానికి గంట సమయం నడక అవసరం. శరీరానికి శారీరక శ్రమ లేకపోవడం కారణంగా మన శరీరంలో కొవ్వు శాతం పెరిగిపోయి గుండెపోటుకు కారణం అవుతున్నాయి. గుండెపోటు వచ్చిన సమయంలోఛాతి నొప్పితో పేషంట్ అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు ఛాతి మధ్యలో అరచేతితో వలు మార్లు నొక్కుతూ, మధ్య మధ్య నోటితో నోటిలో గాలి ఊదాలి. తలవెనక్కి పెట్టి గడ్డాన్ని పైకి ఉంచాలి. కాళ్ల క్రింద ఎత్తుపెట్టాలి. డాక్టర్ను సంప్రదించడం ఉత్తమం.

# కర్షకుని కన్నీరు



**-అరణ్యరోధనగా మారిన పత్తి రైతుల వేదన**

**-అధిక వర్షాలతో సతమతం**

**-దిగుబడి లేక రైతుల దిగులు**

**-మూలిగే నక్కపై తాటికాయ**

**పడ్డట్లుగా సీసీఐ మద్దతు ధర**

**ఖమ్మం గాంధీచౌక్, ప్రభాతవార్త :**

దేశానికి వెన్నుముక అయిన రైతన్నపై ఏదో ఒక గుదిబండ పడుతూనే ఉంటుంది. వర్షాలు సమృద్ధిగా వడినప్పుడు .. క్రిమిపురుగులు పంటలను నాశనం చేయడం, క్రిమి పురుగులు లేవుల్లే అనుకున్నప్పుడు అసలు వర్షాలే పడకపోవడం, లేదంటే అధికంగా వర్షాలు పడి పంట అంత నీటి పాలు కావడం జరుగుతుంటాయి. గత ఏడాది అనేకమంది రైతులు మిర్చి పంట వేయగా క్రిమి పురుగులు చొరబడి సగానికి సగం పంటను నాశనం చేశాయి. దీంతో రైతన్న తీవ్ర భంగపాటుకు లోనయ్యాడు. ఈ తరుణంలో ఈ సారి పత్తి పంటపై మక్కువ చూపి అందరూ పత్తి పంటలను వేయగా ... అధిక వర్షాల కారణంగా పంట మొత్తం వరద పాలైంది. వివరాలలోకి వెళితే...

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతాంగం సుమారు 4 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారు. కాని ప్రకృతి అనుకూలించక ఈ ఆగస్ట్, సెప్టెంబర్ నెలలలో అధిక వర్షాల వలన, పత్తిలో పూత, పింద, కాయ రాలిపోవటం వలన పత్తి దిగుబడి తగ్గిపోయింది. ఈ ఆగస్టులో వర్షాల వలన పత్తికు మందులు పిచికారి చేసే అవకాశం లేకపోవటం వలన పత్తి రైతుకి దిగుబడి లో అధిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అధిక వర్షాల వలన పత్తి ఎదుగుదల తగ్గింది. గత ఏడాది ఉమ్మడి జిల్లాలో రైతాంగం ఎక్కువగా మిర్చి సాగు చేసారు. మిర్చికి మార్కెట్ రేటు లేకపోవటం వలన రైతాంగం మిర్చి బదులు పత్తి సాగు చేయటానికి మొగ్గు చూపారు. అయినప్పటికి ఈ సంవత్సరం అధిక వర్షాల వలన పత్తి దిగుబడి ఒక ఎకరానికి సుమారు 4 నుండి 6 క్వింటాలకు మించి దిగుబడి వచ్చే అవకాశం లేదని రైతులు దిగులు చెందుతున్నారు. సీసీఐ 2025- 26 గాను పత్తి మద్దతు ధర రూ.8110లు ప్రకటించినా.. రైతాంగానికి ఆ రేటు పెద్దగా గిట్టుబాటు అయ్యే అవకాశం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. పత్తి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీల రేట్లు పెరగటం వలన సీసీఐ మద్దతు ధర కనీసం పది వేలకు తగ్గకుండా ఉంటేనే గిట్టుబాటు అవుతుందని రైతాంగం కోరుకుంటున్నారు.

**-చలక భూముల్లో ఎలాంటి ఇబ్బంది లేదు**

**-జిల్లా వ్యవసాయ అధికారి దానసరి పుల్లయ్య**



చలక భూముల్లో ఎలాం టి ఇబ్బంది లేదు. నల్లరేగడి, లో తట్టు ప్రాంతంలో, నీళ్ల నిల్వ ఉన్న పొలాల్లో కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవం. దీని వలన పత్తి లో ఎదుగుదల కూడా కొంత తగ్గుతుంది. కొద్దిగా వర్షాలు తగ్గిన తర్వాత ఎండలు కొడితే పత్తి మొక్కలకు గాలి తగిలి మళ్ళీ ఎరువులు వేస్తే చిగురు వచ్చి కాపు కాస్తాయి. రైతులు 19.19.19 కానీ 20.20.20 మందు పిచికారి చేస్తే బాగుంటుంది. అలాగే మొక్క జొన్న విత్తన ఉత్పత్తి లో రైతులు తొందర పడవద్దని , మొక్క జొన్న విత్తన కంపనీ ఆర్గనైజర్లను పిలిపించి, జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు కమిషనర్తో మాట్లాడించిన తరువాతే రైతులు మొక్క జొన్న విత్తన ఉత్పత్తి మొదలు పెట్టాలని కోరుతున్నాము.

**-పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**-ఆలూరి వీరస్వామి**

**-చిన్న గోపతి గ్రామం, కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా**



నేను నాలుగు ఎకరాలలో పత్తి వేశాను. అధిక వర్షాల వల్ల దిగుబడి తగ్గింది. నాలుగు ఎకరాలలో ఇప్పటి వరకు కింటన్నర దిగుబడి వచ్చింది. ఖమ్మం మార్కెట్లో ఈ పత్తి అమ్మాను. కింటాకు రూ.6400 రేటు పలికింది. పత్తి రైతులని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాము.



## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో విశ్వామిత్రకు చోటు...

**ఇప్పటివరకు 1211 మొక్కలు నాటిన చిన్నారి...**

**చుంచుపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

నేడు మనం నాటే మొక్కే రేపటి తరాలకు ప్రాణవాయువును ఇస్తుందని అందరం చదువు కున్నాం... కానీ... దానిని ఆచరణలో మాత్రం పెట్టాం... ఐన ప్రతి రోజు మొక్కలు నాటడం అంటే ఏంటో ఒర్పు ఉండాలి... అది కూడా ఆడుకునే వయస్సులు అంటే ఇంకా కష్టం.. బడికి వెళ్ళామా.. మల్లి ఇంటికి వచ్చి ఆడుకున్నామా... అమ్మ పెట్టింది తిన్నామా... డాడీ తో బయటికి వెళ్ళామా అన్నట్లు పిల్లలు ఉంటే.. కానీ ఈ బుడతడు మాత్రం... రోజు స్కూల్ అయిపోయిన తర్వాత కచ్చితంగా మొక్కను నాటుతూ అందరి శబాష్ అనిపించుకోవడమే కాదు... ఇప్పుడు ఏకంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్నారు... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన విశ్వామిత్ర చౌహాన్ వాక్ ఫర్ ట్రీస్ అనే కాన్సెప్ట్ తీసుకొని ప్రతిరోజు మొక్కలు నాటుతూ వాతావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ప్రచారం నిర్వహిస్తూ ప్రముఖులతో మొక్కలు నాటుతూ నిత్య ప్రేరణగా నిలుస్తున్నాడు 2 జూన్ 22 నుండి ప్రతిరోజు మొక్కలు నాటుతూ 1211 మొక్కలు నాటి ప్రపంచంలోనే అతి చిన్న వయసులో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారిగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్నడని నిర్వాహకుల నుండి నిర్ధారణ పత్రం అందుకున్నట్టు తండ్రి జయరామ్ తెలిపారు .త్వరలో హైదరాబాద్ వేదికగా ప్రముఖుల చేతుల మీదుగా నిర్వాహకులు రికార్డును అందించనున్నారని విశ్వామిత్ర తండ్రి తెలిపారు. ఇప్పటికే విశ్వామిత్ర చౌహాన్ పలు ప్రపంచ రికార్డుల్లో చోటు సంపాదించుకున్న విషయం విధితమే . జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మూడుసార్లు జిల్లా అటవీ శాఖ అధికారి చేతుల మీదుగా రెండుసార్లు ప్రశంసా పత్రాలు అందుకున్నాడు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్న విశ్వామిత్ర చౌహాన్ కు ప్రముఖులు అభినందనలు తెలిపారు జిల్లా వాసికి వరల్డ్ రికార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దిగుబడి రాలేదని పత్తి పంట పశువుల పాలు




చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

దిగుబడి రాలేదని ఓ రైతు తన పత్తి పంటను పశువులకు మేతగా ఉంచిన దుస్థితి మండలంలోని కోనాపురం గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన పరికి సాంబయ్య అనే రైతు తన రెండు ఎకరాల పంట భూమిలో పత్తి పంటను సాగు చేశాడు. అతడితో పాటు మరికొంత మంది రైతులు పత్తి పంట సాగుకు మొగ్గు చూపారు. కాగా ఇటీవల కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షాలతో ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది, ఈ పాటికే రైతులు ఓ దఫ పత్తిని తీయాల్సి ఉంటుంది. అలాంటిది రైతు పత్తి పంట ఎడతెరిపి లేని వర్షాలతో పూర్తిగా జాలు పట్టి పాడైపోయిందన్నారు. ప్రస్తుతం, పూత కాతతో ఉండాల్సిన పత్తి పంట కేవలం ఆకులు మాత్రమే మిగిలాయన్నారు. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట కనీసం పెట్టుబడి రాని పరిస్థితి నెలకొందన్నారు. కూలీల డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. దీంతో నిరాషకు గురైన రైతు పశువులకు మేతగా వేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కాగా పంటలు కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నెక్కొండ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామపార్టీ మాజీ అధ్యక్షులు మాజీ సొసైటీ డైరెక్టర్ కనపర్తి రమేష్ ఇటీవల మృతిచెందగా ఆదివారం దశదిన కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేతో పాటు నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, వజ్రాల శేఖర్ రెడ్డి, ఇదునూరి ప్రభాకర్, గుండ్రపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాదాన్ని తరిమి మహిళా హక్కులను కాపాడుదాం



కొణిజర్ల సెప్టెంబర్ 28 ప్రభాత వార్త:

మనువాదన్ని తరిమి మహిళా హక్కులను కాపాడుకుందామని ఐద్వా ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోతనికెళ్ళ గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఐద్వా ఆధ్వ ర్యం లో బతుకమ్మ సెంటర్లను జిల్లా ఐద్వా అధ్యక్షు రాలు మెరుగు రమణ, జిల్లా నాయకు రాలు తాళ్లపల్లి విజయ , కురిలి సరోజిని లు తనికెళ్ల లో స్థానిక వినాయకుని గుడి, యాస అనంతరామయ్య నగర్ లలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సెంటర్ల సందర్శించి స్థానికలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నేటి భారత దేశంలో మనువా దాన్ని అమలు చేయడానికి కొంతమంది దుష్ట శక్తులు ప్రయత్నిస్తున్నారని,దీనిని అరికట్టవలసిన బాధ్యత మహిళలుగా అందరిపైన భాద్యత ఉందని, ఆడపిల్లను పుట్టనిద్దాం..ఎదగనిద్దాం.. అనే అంశం మీదనే బతుకమ్మ పండుగ నడుస్తుందని , సమాజంలో బ్రూణ హత్యలు అరికట్టలని మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు,అత్యాచారాలు ,అరి ట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహిళా హక్కుల కోసం ఐద్వా సంఘం తరఫున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపి, మహిళలు సమాజంలో పురుషులతో పాటు సమాన హక్కుల కలిగి ఉండాలని, మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ఎల్లప్పుడూ సిపిఎం పార్టీ అండగా ఉంటుందని, ఉపాధ్యాయ సంఘాలు అండగా ఉంటాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, పార్టీ గ్రామ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు,యాస తిలక్, మాజీ వార్డ్ మెంబర్ యాసా లక్షి ్మ, గూడూరు సత్యవతి,బైరి మంగమ్మ,పుప్పాల సీతారామ, చిన్న స్వాతి,పెద్ద స్వాతి ,మాదిన్ని వెంకటరమణ,మచ్చ సత్యవతి, అనిత,స్వాతి ,సరోజిని , సునీత, పలువురు మహిళలు

## పోలీస్ సిబ్బందికి యోగా, వ్యాయామం తప్పనిసరి



కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

ఆరోగ్యమే మహాభాగ్యమని ఖమ్మం ఇంటెలిజెన్స్ ఎస్పై సిరిపురపు పుల్లయ్య అన్నారు.ఆదివారం ఆరోగ్యంపై అవగాహ న కల్పిస్తూ ఆదర్శప్రాయంగా ఆయన తన స్వగ్రామమైన ముచ్చర్ల నుంచి ఖమ్మం సర్దార్ వల్లభా య్ పటేల్ స్టేడియం వరకు హాఫ్ మార థాన్ (21 కి.మి) పరుగు నిర్వహించారు. పరుగు, ఈత, టెన్నిస్, ఇతర క్రీడల్లో పా ల్గొనడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చని చెప్పారు.ప్రతి పోలీస్ సిబ్బంది తప్పని సరిగా యోగా,ఈత, వ్యాయామం వంటి కార్యకలాపాలను అలవాటు చేసు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటలిజెన్స్ ఎస్ఐ షేక్ రహీం, స్థానికులు, యువ కులు, పోలీస్ సిబ్బంది, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గద్దర్ పాలదార పాటల పుస్తక ఆవిష్కరణ

నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ప్రజాయుద్ధ నౌక విప్లవ గాయకుడు గద్దర్ పాలదార పాటల పుస్తక ఆవిష్కరణలో నర్సంపేటకు చెందిన గాయకుడు నెల్లుట్ల సుమన్ పాల్గొన్నారు. డివిజన్‌లోని దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన గాయకుడు రచయిత నెల్లుట్ల సుమన్ ఈ పుస్తకంలో ఒక పాట రాశాడు. ఈ పుస్తక ఆవిష్కరణ హైదరాబాద్‌లోని సిపిఐ భవన్‌లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అల్లం నారాయణల చేతుల మీదుగా ఆవిష్కరించబడింది. ఈ సందర్భంగా సుమన్‌ను వీరితో పాటు గద్దర్ కొడుకు సూర్యం, ప్రొఫేసర్ కాసీంలు అభినందించారు.

## పంచాయతీ కార్యదర్శి నుండి ఎక్సైజ్ ఎస్ఐగా

చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కాసర్ల సురేష్‌రెడ్డి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు. చెన్నారావుపేటలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూనే అతను గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమయ్యారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం గ్రూప్-2 పరీక్షా ఫలితాలను వెల్లడించింది. ఇందులో పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు. కాగా పంచాయతీ కార్యదర్శి నుండి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపిక కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## చేపల చెరువులో విష ప్రయోగం చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి



కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పింజరమడుగు చిన్న చెరువులో విష ప్రయోగం చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షి ంచా లని మత్స్య సహకార సొసైటీ సభ్యులు ఆదివారం డిమాండ్ చేశారు.రెండో రోజు చెరువు వద్ద మృతి చెందిన చేపలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు.కష్టపడి పెంపకం చేస్తున్న చేపలను కొందరు కక్షపూరితంగా చేపల చెరువులో మందు కలిపేరన్నారు.ప్రభుత్వం స్పందించి తమ ను ఆదుకోవాలని వారు కోరారు.

## ఆర్కే పురం రోడ్డుపై చేరుతున్న డ్రైనేజీ నీరు

కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం రామకృష్ణాపురంలో డ్రైనేజీ నీరు రోడ్డు పైకి చేరుతుందని దా ని కారణంగా రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆదివారం వాపోయా రు.అటు రోడ్డుపై బురద పేరుకుపోవడం తో దోమలకు నిలయంగా మారి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశముందని పేర్కొన్నారు.డ్రైనేజీ కాలు వలు నిర్మాణం చేపట్టాలని అనేకమార్లు సంబంధిత అధికారులను విన్నవించిన ఫలితం లేకపోయిందని వాపోయారు. ఇప్పటికైనా ఈ విషయమై దృష్టి సారించి అధికారులు,పంచాయతీ కార్యదర్శి స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.లేని యెడల ఆందో ళన చేస్తామని వారు హెచ్చరించారు.

## నేడు కామేపల్లి సొసైటీ కార్యాలయంలో మహాజన సభ సమావేశం

కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :



కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణం లో మహాజనసభ సమావేశం ను సోమ వారం ఉదయం 11 గంటలకు నిర్వహి స్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయ ల వీరభద్రం, సొసైటీ కార్యదర్శి గాదె నాగ య్య ఆ ది వా రం తె లిపారు. సమావేశంలో అంచనా బడ్జెట్ ,ఆడిట్ రిపోర్ట్ ను ఆమోదించటం జరుగుతుందన్నారు. సంఘ సభ్యులు సకాలంలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు.